## నేను రాజకీయాల్లో లేను

**వెంకయ్యనాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు**
**వచ్చే అవకాశమూ లేదంటూ ప్రకటన**



హైదరాబాద్,ఫిబ్రవరి12: భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను రాజకీయాల్లో లేను.. వచ్చే అవకాశమూ లేదంటూ ప్రకటించారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారం ప్రకటించిన సందర్భంగా.. ఎంపీ సుజనా చౌదరి,

మిగతా 2లో..


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 13-02-2024 | సంపుటి: 16 | సంచిక: 328 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799


## రాజ్యాంగ ఉల్లంఘన కాదు

**డిప్యూటీ సీఎంల నియామకంపై సుప్రీం వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి12: రాష్ట్రాల్లో ఉపముఖ్యమంత్రుల ను నియమించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. ఈ విధానాన్ని అవలంబించడం రాజ్యాంగ ఉల్లంఘన కాదని స్పష్టం చేసింది. డిప్యూటీ సీఎంల నియామకాన్ని సవాల్ చేస్తూ పబ్లిక్ పొలిటికల్ పార్టీ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన

మిగతా 2లో..


ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com







# షరతులు అంగీకరిస్తేనే ప్రాజెక్టుల అప్పగింత





### ఉమ్మడి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేది లేదు

- తెలంగాణ శాసనసభ తీర్మానం
- తీర్మానాన్నిఏకగ్రీవంగా ఆమోదించిన అసెంబ్లీ
- కృష్ణాపై విజయం సాధించాం
- కేటీఆర్ ట్విట్టర్లో ఆనందం
- కెఆర్ఎంబిపై అసెంబ్లీలో తీర్మానం
- మేం మద్దతు ఇస్తామన్న కవిత

హైదరాబాద్,ఫిబ్రవరి12: రాష్ట్ర ప్రభుత్వం విధించిన షరతులకు అంగీకరించకపోతే ఉమ్మడి ప్రాజెక్టులను కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకి అప్పగించేది లేదని తెలంగాణ శాసనసభ తీర్మానించింది. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అప్పటి ప్రభుత్వం కృష్ణా బేసిన్ అవసరాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని, 299 టీఎంసీలకు అంగీకరించడం తీవ్ర తప్పిదమని తీర్మానంలో ప్రభుత్వం పేర్కొంది. కేఆర్ఎంబీ పరిధిని కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసినప్పటికీ అప్పటి ప్రభుత్వం కనీసం

మిగతా 12లో..

## భారత మాజీ నౌకాధికారులకు విముక్తి



**భారత్‌కు అప్పగించిన ఖతార్**

- దౌత్యపరంగా విజయం సాధించిన మోడీ
- ఏ ఉద్యోగం చేస్తున్నామన్నది కాదు
- దేశానికి సేవచేయడమే ముఖ్యం
- మా ప్రభుత్వంలో పారదర్శకంగా నియామకాల ప్రక్రియ

**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12: ఖతార్‌లో గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయిన ఎనిమిది మంది భారత నావికాదళ మాజీ అధికారులను అక్కడి ప్రభుత్వం విడుదల చేసింది. 18 నెలలుగా వీరు అక్కడి జైల్లో ఉన్నారు. వీరికి విధించిన మరణ దండనను ఇప్పటికే న్యాయస్థానం జైలు శిక్షగా మార్చిన విషయం తెలిసిందే. తాజాగా దాని నుంచి కూడా విముక్తి కల్పించిన ఖతార్ భారత్‌కు అప్పగించారు. ఏడుగురు ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఖతార్ నిర్ణయాన్ని భారత ప్రభుత్వం స్వాగతించింది. దహ్రా గ్లోబల్ కంపెనీలో పనిచేస్తూ ఖతార్‌లో అరెస్టయిన ఎనిమిది మంది భారతీయ పౌరులను విడుదల చేయడాన్ని భారత

మిగతా 2లో..

## నేడు కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించనున్న సీఎం రేవంత్ రెడ్డి

- మంత్రుల బృందం అధికారులు
- ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు

**మహాదేవపూర్ కాటారం మండల పరిసర ప్రాంతాల్లో భారీ పోలీస్ బందోబస్తు**

ఉత్తర తెలంగాణ ఉమ్మడి జిల్లాల బ్యూరో చీఫ్, బందెల రాజశేఖర్
ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 12

కాళేశ్వరం పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణాలు, అవకతవకలు పిల్లర్లు కుంగిపోయిన ఘటన నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేల మేడిగడ్డ సందర్శించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల రాక కోసం అధికార యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణం నుంచి ప్రత్యేక బస్సుల్లో సీఎంతో పాటు ఎమ్మెల్యేలు మంత్రులు రానుండడంతో మహదేవపూర్ నుంచి మేడిగడ్డ వరకు రోడ్లకు మరమ్మతులు నిర్వహించారు. సెంటర్ లైనింగ్ రోడ్డుకు ఇరువైపులా

మిగతా 2లో..



## కేసీఆర్ సభకు ఎందుకు రాలేదు..?

- దక్షిణ తెలంగాణ కృష్ణా జలాలపై ఆధారపడి ఉంది
- హరీశ్‌రావు సభలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారు
- ఈ రోజు తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో కీలక ఘట్టం
- ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేది లేదు
- అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రజా ప్రభుత్వం పెట్టింది
- ప్రభుత్వం నిర్ణయాన్ని కేసీఆర్ స్వాగతిస్తున్నట్టా..?
- అసెంబ్లీకి హాజరు కానందున వ్యతిరేకిస్తున్నట్టా..?
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- ఏపీకి కృష్ణాజలాలను ధారపోసింది కేసీఆరే
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కేఆర్ఎంబీపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రాలేదు?
- అసెంబ్లీకి రాని కేసీఆర్ నల్గొండకు ఎలా వెళ్లారు..?

**అసెంబ్లీలో కృష్ణా జలాలపై చర్చ సందర్భంగా భట్టి**

హైదరాబాద్,ఫిబ్రవరి12: తెలంగాణ బడ్జెట్ సెషన్ వాడీవేడిగా జరుగుతోంది. కృష్ణా జలాలపై చర్చ జరిగింది. ఇలాంటి కీలక సమయంలో సభకు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు రాకపోవడాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణ కృష్ణా జలాలపై ఆధారపడి ఉందని సీఎం పేర్కొన్నారు. హరీశ్‌రావు సభలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారని

మిగతా 12లో..

## తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

- హుక్కా కేంద్రాలను నిషేధిస్తూ చట్టం
- పొగాకు ఉత్పత్తుల ప్రకటనలపైనా రాష్ట్రం నిషేధం

**ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ**



హైదరాబాద్,ఫిబ్రవరి12: తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. హుక్కాపై నిషేధం విధించింది. తెలంగాణలో హుక్కా కేంద్రాలను నిషేదించే సవరణ బిల్లును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరఫున మంత్రి శ్రీధర్ బాబు బిల్లు ప్రవేశ పెట్టగా సభ ఆమోదించింది. బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు సభకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి యువతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు

మిగతా 12లో..

## కాంగ్రెస్ చెప్పిన విషయాలు అవాస్తవాలు

- అవాస్తవాల పుస్తకం అని బుక్ పేరు రాయల్సింది
- అపెక్స్ కమిటీ మీటింగ్‌లో కేఆర్ఎంబీ కనిపించలేదు
- ఉత్తమ్ సత్యదూరమైన ప్రజెంటేషన్ ఇచ్చారు
- అసెంబ్లీ సమావేశాల్లో మాజీ మంత్రి హరీశ్ రావు
- పవర్ ప్రెజెంటేషన్ మొత్తం ఇంగ్లీష్ లోనే..
- ఉత్తమ్ మాట్లాడేది మాకే అర్థం కాలేదు
- ప్రజలకు ఏం అర్థంమౌతుంది..?

**మీడియాతో చిట్ చాట్‌లో కేటీఆర్**



హైదరాబాద్,ఫిబ్రవరి12: అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ అవాస్తవాలని ఆధారాలతో సహా తిప్పి కొట్టారు మాజీ మంత్రి హరీశ్ రావు. నల్లగొండ సభకు స్పందనగా మీరు ప్రాజెక్టులు అప్పజెప్పబోమని తీర్మానం చేయడం సంతోషమని.. తాము స్వాగతిస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు. అసెంబ్లీలో



## ఉద్యోగ నియామక పరీక్షల వయోపరిమితి పెంపు

**46 ఏళ్ల వరకు ఉద్యోగాలకు దరఖాస్తుకు అవకాశం**

హైదరాబాద్,ఫిబ్రవరి12: ఉద్యోగ నియామక పరీక్షల వయోపరిమితి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది.

మిగతా 12లో..

## బలపరీక్షలో నెగ్గిన నితీష్ కుమార్ ప్రభుత్వం

**మద్దతుగా నిలిచిన 129 మంది ఎమ్మెల్యేలు**



బీహార్,ఫిబ్రవరి12: బీహార్ అసెంబ్లీలో జరిగిన బలపరీక్షలో ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ సర్కార్ విజయం సాధించింది.

మిగతా 2లో..

## రేషన్ షాపుల్లో మోదీ పోస్టర్లు.. వ్యతిరేకించిన కేరళ సీఎం

తిరువనంతపురం,ఫిబ్రవరి12: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోదీ పోస్టర్లు, బ్యానర్లు పెట్టాలన్న కేంద్రం ఆదేశాలు సరికాదని, దాన్ని అమలుచేయడం కష్టమని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రేషన్ దుకాణాల్లో మోదీ బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటుచేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిందా అని అడిగిన ప్రతిపక్ష

మిగతా 2లో..



## బుల్డోజర్‌తో కూల్చడం ఫ్యాషన్‌గా మారింది

**మధ్యప్రదేశ్ మున్సిపల్ అధికారులకు హైకోర్టు చురకలు**

ఉజ్జయిని,ఫిబ్రవరి12: మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో ఇంటి కూల్చివేత కేసులో మున్సిపల్ కార్పొరేషన్‌కు ఇండోర్ హైకోర్టు చురకలంటించింది. ఎవరి ఇంటినైనా కూల్చడం ఫ్యాషన్‌గా మారిందని కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. దోషులకు కోర్టు జరిమానా కూడా విధించింది. బుల్డోజర్‌తో ఇంటిని కూల్చిన చర్యపై హైకోర్టు ప్రశ్నలు సంధించింది. ఇండోర్ బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ వివేక్ రుషియా మాట్లాడుతూ.. సహజ న్యాయ సూత్రాలు పాటించకుండా ఇప్పుడు ఏ ఇంటినైనా కూల్చివేయడం 'ఫ్యాషన్'గా మారిపోయిందని వ్యాఖ్యానించారు. ఉజ్జయినిలో ఓ కేసుకు సంబంధించి నిందితుడి భార్య హైకోర్టును ఆశ్రయించగా.. ఈమేరకు వ్యాఖ్యలు చేసింది. మధ్యప్రదేశ్‌కు

మిగతా 12లో..

## రాష్ట్రంలో అధికారుల బదిలీల పర్వం

- తెలంగాణలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ
- ఎక్సైజ్ సూపరింటెండెంట్ల బదిలీ
- పంచాయతీరాజ్ శాఖలో భారీగా బదిలీలు
- ఆబ్కారీ, పంచాయతీరాజ్ శాఖల్లో భారీగా బదిలీలు

**ఉత్తర్వులు జారీచేసిన సీఎస్**

హైదరాబాద్,ఫిబ్రవరి12: రాష్ట్రంలో 12 మంది ఐపీఎస్‌లు బదిలీ జరిగింది. ఈ మేరకు సోమవారం తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు బదిలీ కాగా, సుధీర్‌బాబును హైదరాబాద్ మల్టీజోన్ ఐజీగా నియమించారు. ఇక రాచకొండ సీపీగా తరుణ్‌జోషిని నియమించారు.




మిగతా 2లో..

## బిఆర్ఎస్‌తో పొత్తు ఉండదు

**వచ్చే ఎన్నికల్లో ఒంటరి పోరు**
**బిజెపి కార్యదర్శి బండి సంజయ్ వెల్లడి**

కరీంనగర్,ఫిబ్రవరి12: తమకు ఎవరితోనూ పొత్తులు ఉండవని పొత్తులపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో ఒంటరిగా పోటీ చేస్తామని ఆయన అన్నారు. బిఆర్ఎస్తోఓ పొత్తులతో కలసి వెళతారన్న

మిగతా 12లో..



# ఉత్పత్తి, ఉత్పాదకత పెంచాలి



మందమర్రి , ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి) : సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత మరింత పెరగాలని, ఉద్యోగస్తులు అందరూ కృషి చేయాలని మందమర్రి ఏరియా జిఎం ఏ. మనోహర్ అన్నారు. సోమవారం ఆయన జిఎం కార్యాల యంలోని అన్ని డిపార్ట్మెంట్ల సిబ్బంది, సివిల్ డిపార్ట్మెంట్, ఎంవిటిసి ఉద్యోగస్తులం దరికీ మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ కంపెనీ ముందు అనేక సవాళ్లు ఉన్నాయని దీనికోసం ఉత్పత్తిని ఉత్పాదకతను బొగ్గు నాణ్యత ప్రమాణాలను పెంపొందించుకోవడం అవసరమన్నారు. గని ఉద్యోగస్తులు కంపెనీకి సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పా దకత పెరుగుతుందని, అందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులు చేయడం వలన అనుకున్న లక్ష్యాలు చేరడానికి తమ యొక్క పనితనాన్ని మెరుగుపరచుకోవడం వలన లక్ష్యాలు చేరుకోవడం సులువుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఏ. రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీ యుసీ నాయకులు ఏ.ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీ సీఎంఓఏఐ రవి, నాగరాజ్ ఏజిఎం ఈఎం, పి.రాజన్న డీజిఎం ఐఈడి, శ్రీనివాసులు డీజిఎం సివిల్, ఉజ్వల్ బందోపాధ్యాయ ఏరియా సర్వే ఆఫీసర్, శంకర్ ఎంవిటిసి మేనేజర్, రమణారెడ్డి ఫారెస్ట్ అధికారి, మైత్రేయ బందు డివైపిఎం, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కోదాడ కవియాత్రలో
# ఉమ్మడి ఆదిలాబాదు జిల్లా కవులకు సన్మానం

**కవియాత్రవల్ల జనులనాడిని పసిగట్టవచ్చు**
**కోదాడ కవియాత్ర జనులకు**
**నూతన చైతన్యం నింపింది**




నిర్మల్ ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి ) నిర్మల్ ప్రధాన కేంద్రానికి చెందిన ప్రముఖ కవులు కవియాత్ర వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కారం శంకర్, కవియాత్ర జాతీయ ప్రధాన కార్యదర్శి, వ్యాఖ్యాత బి. వెంకట్, పద్యకవి బొందిడి పురుషోత్తమరావు,ఉట్నూర్ కు చెందిన కవి గోవింద్ నాయక్ లను సూర్యాపేట జిల్లా నడిగూడెంలోని జాతీయ పతాకం రూపశిల్పి పింగళి వెంకయ్య రూప కల్పన జేసిన, గ్రంథాలయ ఉద్యమము నకు రూపునిచ్చిన కొమర్రాజు లక్ష్మణ రావు నివసించిన రాజావారి కోటలో ఆంధ్రప్రదేశ్ జానపద అకాడమీ పూర్వ చైర్మన్ పొట్లూరి హరికృష్ణ, సిలివేరు సాహితీ సేవా కళాపీఠం అధ్యక్షులు సిలివేరు లింగమూర్తి,సినీ గేయ రచయిత సాధనాల వెంకట్ స్వామి నాయుడు, కోదాడ రచయితల సంఘం అధ్యక్షులు పుష్పాల కృష్ణమూర్తి, నడిగూడెం డాక్రి సంస్థ అధ్యక్షులు కుర్ర జితేంద్రబాబు ,చేతుల మీదుగా విశిష్ట అతిథులుగా సన్మానమును అందుకున్నారు.

ప్రేమ శాంతి జ్ఞానం అనే అంశంపై కవులు, రచయితలు కవితలను చదివి వినిపించారు.కోదాడలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ప్రారంభమైనదని, కోమరబండ, ఆకుపాముల,ముకుందాపురం,సరికొత్త గూడెం, మునగాల,కృష్ణానగర్, నడిగూడెం డాక్రి సంస్థ వరకు కవియాత్ర వరకు కొనసాగిన ఈ కవియాత్రలో ఉమ్మడి ఆదిలాబాదు జిల్లా కవులు వారిదైనా సాహితీ పాత్రను పోషించారు,అక్కడి నాలుగు కూడళ్ళమధ్యలో ,జనుల సందోహం మధ్యలో,కవితాగానం జేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, హైదరా బాదు, అమలాపురం, విజయవాడ, విజయ నగరం, విశాఖపట్టణం,వరంగల్ తదితర ప్రాంతాల నుండి 88 మందికవులు,కవులు, కవయిత్రులు,కళాకారులు,తదితరులు పాల్గొని కవితలను వినిపించారు .

కోదాడ కవియాత్రలో సిరికొండ నరసిం హారాజు రచించిన తల్లడిల్లే తల్లివేరు కవితా సంకలనము,ముక్కామల జానకీరాం రచించిన ఆఫ్ లైన్ బాలల కథలు పుస్తకమును ఆవిష్కరించామని కవియాత్ర వ్యవస్థాపక అధ్యక్షులు కారం శంకర్, జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ లు చెప్పారు.కోదాడ నుండి నడిగూడెం రాజావారి కోట వరకు జరిగిన 6 వ కవియాత్ర శాంతియుతంగా, ఆహ్లాదకరంగా జరిగిందని చెప్పారు.కోదాడలోని తేజం విద్యాలయమునకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఘనమైన స్వాగత మును పలికారని.తేజ విద్యాలయములో కవులకు అభి నందన సభను నిర్వహించారని.తేజ విద్యాల యం విద్యార్థినులు కవియాత్రలో పాల్గొని పాటలను పాడా రని. కవులకు దారి పొడవునా త్రాగే నీరును అందించామని , భోజనాలను ఏర్పాటు చేశామని చెప్పారు.తెలుగురాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కవులందరిని ఆత్మీయ సన్మానాలను, ప్రశంసాపత్రాలను అందజేశామని చెప్పారు. కోదాడ సిలివేరు సాహితీ సేవా సంస్థ అధ్యక్షులు సిలివేరు లింగమూర్తి పూర్తి సహకారం మును అందించారని చెప్పారు.అట్లే డాక్రి సంస్థ అధ్యక్షులు కుర్ర జితేంద్రబాబు, కోదాడ రచయితల సంఘం అధ్యక్షులు పుష్పాల కృష్ణమూర్తి, కోశాధికారి శ్రీనివాసరావు లు పూర్తి సహకారం మును అందించారని చెప్పారు.

తెలంగాణలోని సూర్యాపేట జిల్లా కోదాడ నుండి నడిగూడెం (32 కిలోమీటర్ల) వరకు ప్రేమ శాంతి జ్ఞానం అనే అంశంపై కవియాత్ర చక్కగా కొనసాగిందని చెప్పారు.విజయవాడ రచయితల సంఘం అధ్యక్షులు చదల వాడ ప్రకాశ్ రావు,ఖమ్మం సాహితీ సంస్థలు కవులు, హైదరాబాదు అక్షర కౌముది సాహితీ సంస్థ అధ్యక్షులు తులసి వెంకటరమణాచారి, ప్రముఖ నటులు,కవి డా ఆలూరి విల్సన్,పిల్లలమర్రి పినవీరభద్ర గ్రంథాలయం అధ్యక్షులు అవిలేను,ప్రముఖకవి అబ్దుల్ రషీద్ తదితరులు ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారని చెప్పారు.






# విజ్ఞాన శాస్త్ర ఫలాలను
# సద్వినియోగం చేసుకోవాలి

**-వరంగల్ ఆర్ జే డీ సత్యనారాయణ రెడ్డి**



నిర్మల్ ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి) విజ్ఞాన శాస్త్ర ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని, అదే సమయంలో పర్యావరణ పరిరక్షణ కోసం కూడా కృషి చేయాలని విద్యా శాఖ వరంగల్ ప్రాంతీయ సంచా లకులు కె. సత్యనారాయణ రెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వివిధ అంశాల్లో జిల్లా స్థాయి పోటీలు స్థానిక జె వి యన్ ఆర్ పాఠశాలలో సోమవారం జరిగా యి. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యా ర్థులకు ఆయన ప్రశంసాపత్రా లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విజ్ఞాన శాస్త్ర బోధనతో పాటు పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యత కూడా నేర్పాలన్నారు. అలాగే చిన్నతనం నుంచే పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్రధాన అంశాలు నిత్య జీవితంలో అమలు పరచాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. పరిసరాల్లో చెత్త వేయక పోవడం, నీటిని సక్రమ పద్ధతిలో వాడటం, నీటి వృధా అరికట్టడం వంటి చిన్న అంశాలే పర్యావరణ పరిరక్షణ కు ఎంతో తోడ్పడతాయని అన్నారు. డీఈఓ డా. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ ద్వారా మంచి పౌరులుగా తయారు కావా లన్నారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ పరీక్షల అధికారి సిద్ధ పద్మ, జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ డి మణి కుమారి, ఏ ఎమ్ ఓ నర్సయ్య, జిల్లా లోని వివిధ పాఠశాలల విద్యార్థులు, గైడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రాజుకుంటున్న ప్రోటోకాల్ రగడ

నేరడిగొండ ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, పార్టీ కన్వీనర్ శివారెడ్డి, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యంలో ఉన్నటువంటి విలువలను ఏమాత్రం కాపాడకుండా అధికారులు ఎటువంటి ప్రోటోకాల్ లేని వ్యక్తికి, సీసీ రోడ్డు నిర్మాణా ప్రారంభ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ని అతిథులుగా పిలవడం ప్రజాస్వామ్యంలో ప్రజల చే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు ఎటువంటి స్థానం ఇస్తున్నారో కళ్లకు అద్దినట్టు కనబడుతుంది, జిల్లా ఇన్చార్జి మంత్రి స్థానిక ఎమ్మెల్యేను కాదని తమ సొంత పార్టీ సభ్యులకు నియోజకవర్గ నిధులను కట్టబెట్టడం ఏ విధంగా సమంజసము ప్రజలు గ్రహించాలని అన్నారు, ప్రభుత్వ పథకాలైన ఎన్ఆర్ఈజీఎ కింద ఆరు కోట్లు స్థానిక ఎమ్మెల్యేకు, కేటాయించి ఏడు కోట్లు నిధులను సొంత పార్టీ అభ్యర్థి ఆడే గజేందర్ కు ఎలా మంజూరు చేస్తారని ప్రశ్నించారు, ఇంకోసారి ఇటువంటివి పునరావృతమ్ కాకుండా అధికారులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో మండల ఎంపీపీ రాథోడ్ సజన్, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, పెంట వెంకటరమణ,రాథోడ్ సురేందర్,రవీందర్ రెడ్డి,ప్రతాప్ సింగ్,పవన్,గులాబ్,బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి
# అధికారుల సమన్వయంతో కృషి

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

మంచిర్యాల, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి బ్యూరో):-



ప్రజావాణి కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలపై అర్జీదారులు అందించిన దరఖాస్తులను అధికారుల సమన్వయంతో పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాల యాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి రాజన్న మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా సంబం ధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. జిల్లాకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మందమర్రి మండలం అమరవాది గ్రామానికి చెందిన కొక్కుల వీరస్వామి తాను రిజిస్ట్రేషన్ ద్వారా గర్మిళ్ల శివారులో భూమి కొనుగోలు చేశానని, విక్రయ వారసులు తన తప్పుడు పత్రాలు సృష్టించి కోర్టులో కేసు నమోదు చేశారని, ఈ విషయ మై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన మహమ్మద్ తాజ్ బాబా తనకు ఒర్రెగడ్డబస్తీ లో ఉన్న షాపు, స్థలం కెసిఆర్ పార్కు ఏర్పాటులో పోయిం దని, మరొకచోట స్థలం కేటాయించి న్యాయం చేయా లని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన బాద్రపు కమల తమ కుటుంబ పెద్ద పేరిట కన్నాల శివారులో గల భూమిని విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం నాయకంపేట, ఆనందాపూర్ గ్రామ రైతులు మండలంలోని మెట్పల్లి శివారులో తమ గ్రామాల నుండి రహదారి లేదని, గతంలో ఉండే ఎడ్ల బాటను దున్ని సాగు చేసుకోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రహదారి ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని జాఫర్ నగర్ చెందిన ఫరీదాబేగం తాను గత 7 సంవత్సరాలుగా మైనార్టీ గురుకుల పాఠశాల మంచిర్యాలలో వంట సిబ్బంది పని చేశానని, అనారోగ్య కారణాల వలన ప్రస్తుతం పని చేయలేకపోతున్నానని, తనకు ఏదైనా వసతి గృహం, వైద్య కళాశాలలో స్వీపర్ గా పని కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన సముద్రాల సునీల్ తన దరఖాస్తులో సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో జిల్లా చరిత్రను తెలిపే విధంగా మ్యూజియం ఏర్పాటు చేయాలని కోరారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కాంపెల్లి రజిత తాను ఇంటర్ పూర్తి చేశానని, నిరుపేద దివ్యాంగురాలినని, తన పిల్లల పోషణ కొరకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ కు చెందిన నూన్సావత్ చిరంజీవి తన తండ్రి పేరిట ఉన్న పోడు భూమి పట్టాను ఆయన మరణించినందున తన తల్లి పేరిట మార్చాలని అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణంలోని పెద్దనపల్లి ప్రాంతానికి చెందిన పెంద్యం వనిత తాము నివాసం ఉన్న ఇంటి ముందు లీక్ అయి దుర్వాసన రావడం వలన తాము అనారోగ్యానికి గురవుతున్నామని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అంద జేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పట్టణంలోని టీఎన్జీవో భవన్లో మానవ హక్కుల పైన అవగాహన సదస్సు.

నిర్మల్ ఫిబ్రవరి 12( ప్రజాజ్యోతి )



నిర్మల్ పట్టణంలోని టీఎన్జీ వో భవన్లో మాన వ హక్కులపైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి మానవ హక్కుల సంఘం పరిరక్షణ కమిటీ చైర్మన్ హ్యూమం రైట్స్ హెల్ప్ అసోసియేషన్ శ్రీ మహమ్మద్ సాహిల్ ఖాన్ మరియు రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ ఎంఏ సలీం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మీరు నిర్మల్ జిల్లా మరియు ఆదిలాబాద్ జిల్లా మరియు జగిత్యాల జిల్లా నిజామాబాద్ జిల్లా మొదలగు జిల్లాలలో కార్యవర్గ అధ్యక్షులు కార్యదర్శులకు మరియు సభ్యులకు హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసి యేషన్ ఐడి కార్డును మరియు ప్రశంస పత్రా లను అందజేయడం జరిగినది. అలాగే ఇట్టి కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం 2005 పైన కూడా అవగాహన..... కార్యక్ర మాన్ని నిర్వహించినట్లు హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ హైదర్ పత్రికాముఖముగా తెలియజేశారు..ఈ సందర్భంగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడం జరిగినది..



# బకాయిల జీతం చెల్లించండి

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 12,(ప్రజా జ్యోతి):



ఆర్కేపీ ఓసీలో క్యాంటిన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జులై 2022 నుండి ఆగస్టు 2022 వరకు వారం రోజుల జీతం దాదాపుగా 18 నెలల నుండి బకాయిలు చెల్లించడం లేదని ఆర్కే పి ఓసిపి నుండి అనేకసా ర్లు మందమర్రి జనరల్ మేనేజర్ కి దరఖాస్తులు పంపించడం జరిగిందని అన్నారు.కానీ ఇప్పటి వరకు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని క్యాంటీన్ కార్మికుల ఇబ్బందులను గమనించి వారికి తగు న్యాయం చేయాలని ఏఐటియూసి నాయకులు, కాంట్రాక్ట్ ఆధ్వర్యంలో ఆర్కెపి ఓసీ మేనేజర్ కి వినతిపత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పిట్ సెక్రటరీ రామకృష్ణ, యూనియన్ నాయకులు మిట్టపోషం, బాలరెడ్డి, రాజిరెడ్డి, పోగుల రమేష్, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# ఎన్డిఆర్ఎఫ్ బృందాలు...

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు..**



జైనథ్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 12 ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని పలు గ్రామాలలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందా లు ఎన్ వెంక టేశ్వర్లు డిస్టిక్ యువజన (యూత్) క్రీడల అధికారి ఆదిలాబాద్ గారి ఆధ్వ ర్యంలో పదవ తరగతి బీఎన్ నేషనల్ దిసస్త రెస్పాన్స్ ఫోర్స్ ( ఎన్ డి ఆర్ ఎఫ్) బృందాలు జైనత్ మండ లంలోని కామాయి , సాంగ్వి , పెండల్వాడ , గ్రామాలలో విప త్తు నిర్వహణ జాగ్రత్తల గురిం చి మాక్ డ్రిల్ నిర్వహించారు . ఇట్టి కార్యక్రమంలో మండల రెవెన్యూ , మండల ప్రజా పరి షత్ ,పోలీసు శాఖ,ఫైర్ డిపార్ట్మెంట్ , అధికారులు గ్రామ పెద్దలు , గ్రామస్తులు పాల్గొన్నారు..



# అన్నీ ఉన్న మద్దూర్ హాస్పిటల్ అభివృద్ధి సున్నా

- సీఎం ఇలాకలో డాక్టర్లు,స్టాఫ్ నర్స్ ఎన్నుకోవడానికి అవకాశం లేని మద్దూర్ సామాజిక ఆరోగ్య ఆరోగ్య కేంద్రం
- గత లేదా నాడు పరిపాలకుల తప్పిదమే దీని కారణమా
- మద్దూరు మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ఉన్నట్ట..! లేనట్టా..?
- 30 పడకల ఆసుపత్రి కట్టి సంవత్సరాలు గడుస్తున్నా ఇక్కడ డాక్టర్లు మరియు నర్సులు ఉండరు
- ఈ ప్రాంతం ప్రజల సమస్యలు ఆరోగ్య పరిస్థితి ఎవరికి పట్టవా
- సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఇక్కడి సమస్యలను తీర్చాలని: ప్రజల ఆవేదన
- మద్దూర్ ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్లను నియమించాలని ప్రజలు కోరుతున్నారు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి12:** నారాయణపేట జిల్లాలో గత రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న వివిధ మండలాల్లో ప్రభుత్వ ఆసుపత్రి ఉండాలని ఉద్దేశంతో 30 మరియు 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాలను నిర్మించారు.

**సామాజిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం**

నారాయణపేట జిల్లాలో ఉన్న అభివృద్ధిలో ఉన్న మక్తల్ నియోజకవర్గం లో 150 పడకల ఆస్పత్రి,కోస్గిలో 50 పడకల ఆసుపత్రి, మద్దూరు మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మించారు.

**అన్నీ ఉన్న మద్దూర్ మండల అభివృద్ధి సున్నా**

ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం స్టాఫ్ నర్స్ సెలక్షన్ అనేవి జోన్ ల ప్రకారం కొనసాగుతుంది. మక్తల్, కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్ర ఆస్పత్రులు స్టాఫ్ నర్స్ ఎన్నుకోవడంలో ఈ ప్రాంతాలకు మాత్రమే అవకాశం ఇచ్చి మద్దూరు కి మాత్రం ఎలాంటి అవకాశం లేకుండా అన్ని ఉన్నా... అల్లుడి నోట్లో సున్నా అన్నట్టు ఈ ప్రాంత ప్రజల పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఈ పరిస్థితికి కారకులు ఎవరు..? గత ప్రభుత్వ అధికారుల,ప్రజాప్రతినిధుల**

మద్దూరు పట్టణ కేంద్రంలో నిర్మించిన 30 పడకల ఆస్పత్రి నామాత్రంగానే నిలిచిపోయేటాట్టుగా మారిందని దీనికి కారకులు ఆయా శాఖ జిల్లా రాష్ట్ర అధికారులు లేక ఇక్కడ నాయకులదా అని ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఈ మారుమూల ప్రాంత ప్రజల సమస్యలు ఎవరు నెరవేర్చాలి.

**సీఎం రేవంత్ రెడ్డి స్పందించి సమస్య తీర్చాలి**

తెలంగాణ రాష్ట్రంలోని మారుమూల ప్రాంతమైన నారాయణపేట జిల్లా ఒకటి అందులో భాగంగా మద్దూరు మండల కేంద్రం ఇప్పుడు ఇప్పుడు మాత్రమే అభివృద్ధిలో ముందు కొనసాగుతుంది కానీ ఇక్కడ రకరకాల సమస్యలతో ప్రజలు యువత చాలా సమస్యల గురవుతున్నారు. ప్రస్తుతం మద్దూరు పట్టణ కేంద్రం నిర్మించిన 30 పడకల ఆసుపత్రి స్టాఫ్ నర్స్ మరియు డాక్టర్లు ఎన్నుకోవడానికి అవకాశం లేకపోవడం విడ్డూరంగా ఉందని కావున తన నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా వెంటనే స్పందించి మీ ఆసుపత్రిలో 24 గంటల డాక్టర్లు, స్టాఫ్ నర్స్ ఉండేటట్లు చూడాలని ప్రజలు ఆవేద వ్యక్తం చేశారు.

# రానున్న ఎన్నికల్లో బీజేపీ ... 400 ఎంపీ స్థానాలు పక్కా

## 20 నుండి బస్సు యాత్రలు

### మాజీ ఎంపీ,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** కేంద్రంలో 25 ఏళ్ల పాటు బిజెపి పాలన కొనసాగనుందని మాజీ పార్లమెంటు సభ్యులు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ.జితేందర్ రెడ్డి అన్నారు. మోదీ పాలనకు ముందు మోదీ పాలన తర్వాత చూసుకుంటే దేశంలో అభివృద్ధి ఎంతో మార్పు వచ్చిందని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి 370 స్థానాలు ఎన్డీఏ కూటమికి 400 ఎంపి స్థానాలు పక్కా రానున్నాయని అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొత్తం 543 ఎంపీ స్థానాలను బిజెపి 174 క్లస్టర్లుగా విభజించడం జరిగింద న్నారు. క్లస్టర్ వారిగా బస్సు యాత్రలో ఈనెల 20 నుండి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ బస్సు యాత్రలకు జాతీయ రాష్ట్ర నాయకులు నాయకత్వం వహించి క్లస్టర్ స్థాయిలో బస్సు యాత్ర కొనసాగుతుందన్నారు. గత పదేళ్ళుగా నరేంద్ర మోదీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించడం రానున్న రోజుల్లో చేపట్టనున్న అభివృద్ధి సంక్షేమాలను వివరించి ప్రజలను మరింత చైతన్యవంతం చేయడం జరుగుతుందన్నారు. నరేంద్ర మోదీ కంటే ముందు కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు , అధ్వాన్నమైన రోడ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురయ్యారన్నారు. నరేంద్ర మోడీ వచ్చాక కరెంటు కష్టాలు తొలగడమే కాకుండా అందమైన జాతీయ రహదారుల నిర్మాణం అత్యధునికమైన రైల్వే వ్యవస్థ ను కల్పించి ప్రయాణాన్ని సులభతరం చేయడం జరిగింద న్నారు. వందేభారత్ రైలు ప్రయాణం విదేశీ ప్రయాణాలను మరిపిస్తుందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు మహిళా సంఘాలకు రుణ సదుపాయాలు కల్పించి వారి అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో కనిపించే ఎల్ఈడి లైట్లు, సీసీ రోడ్లు, మురుగు కాలువలు అన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారానే ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. దేశ జిడిపి ని పరిశీలిస్తే గతంలో కంటే నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎంతో మెరుగైన జిడిపి సాధించడం జరిగిందన్నారు. అయోధ్యలో దేశ ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి అయోధ్య రామజన్మ స్థానంలో భవ్యమైన రామ మందిరం నిర్మాణం ప్రాణ ప్రతిష్ట వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయన్నారు. కథలు చరిత్ర పుస్తకాల్లో సినిమాల్లో చూసిన విధంగా రామరాజ్యం అయోధ్య బాలరాముడు ప్రాణతిష్టాపన సందర్భంగా అయోధ్య నగరంలో కనిపించిందని జితేందర్ రెడ్డి అన్నారు. అయోధ్య దర్శనం పూర్వజన్మ సుకృతమని చెప్పవచ్చు అన్నారు. అయోధ్య దర్శనం కోసం రైల్వే సదుపాయాలు కూడా కల్పించడం జరిగిందన్నారు. దేశ ప్రజలందరూ అయోధ్య సందర్శనకు రావాలన్నారు. ప్రజల ఆర్థిక సహాయంతో రామ మందిర నిర్మాణం పూర్తయిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో వికసిత భారత్ లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు తెలిపారు .ఈనెల 20 నుండి జరగనున్న బస్సు యాత్రలో పార్టీ శ్రేణులు ప్రజలు పాల్గొని విజంతం చేయాలని ఏపీ. జితేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరులకు బిజెపి జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కర్, మక్తల్ అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవరింటి నరసింహారెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు బి. రాజశేఖర్ రెడ్డి ,నాయకులు గంగాధర్ గౌడ్ ,చీరాల సత్యనారాయణ వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో 100% ఫలితాలు సాధించాలి

:జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి12** విద్యాశాఖతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థుల ఫలితాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు.విద్యార్థుల ప్రాక్టీస్ మెరుగైన ఫలితాలు అందిస్తుందని, అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం నిర్వహించిన పానల్ ఇన్స్పెక్షన్ వల్ల లక్ష్యాత్మక బోధన అలవడిందని ప్రశంసించారు.ప్రాథమిక స్థాయిలోనూ విద్యాసంవత్సరం ప్రారంభంలో ఉన్న ఉత్సాహాన్ని కొనసాగిస్తూ



చివరిలో కూడా 40 రోజుల ప్రత్యేక ప్రణాళిక స్పెషల్ యాక్షన్ ప్లాన్ అమలు పరచాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థి స్థాయి కనుగుణంగా ప్రణాళికలు రూపొందించి అమలుపరచాలని ధారాళంగా చదవడం మాత్రమే కాకుండా, చదివింది అర్థం చేసుకొని సొంతమాటల్లో రాయగలడం సామర్థ్యంగా పరిగణించాలని, ఒకటి రెండు తరగతులకు జాలి ఫోనిక్స్‌ను మరింత ఫలవంతంగా అమలుపరచాలని రెండవ తరగతిలోని ప్రతి విద్యార్థి ఆంగ్ల పదాలను వాక్యాలను అనర్గళంగా చదవగలగాలని కోరారు. 3,4,5 తరగతులకు సిలబస్ తో బాటుగా విద్యార్థి వారీగా సొంతంగా చదివే సామర్థ్యం రావాలని, ఉపాధ్యాయులు కూడా పుస్తకపఠనం చేస్తూ, విద్యార్థులకు మారదర్శకంగా ఉండాలని విద్యార్థులకు చదవడం ఒక అలవాటుగా మార్చాలని అన్నారు.పిల్లల కోసం కార్యక్రమం అమలును మరింత పటిష్టం చేయాలన్నారు.సమీక్షలో డీ ఈఓ అబ్దుల్ ఘాని, సెక్టరల్ అధికారులు పాల్గొన్నారు.

# కౌన్సిల్ సభ్యులు ఇక ప్రజా సంక్షేమం కోరి పనిచేస్తారు

: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

- వ్యక్తి గత విమర్శలు ఉండవు. సిద్ధాత పరమైన విమర్శలు మాత్రమే ఉంటాయి
- రాజకీయాలు వదిలి, ఇప్పుడు ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికే పనిచేస్తాం
- గత నాలుగు సంవత్సరాలు వృధా అయింది
- చిల్లర మల్లర రాజకీయాలు చేయదలుచుకోలేదు
- కాంగ్రెస్ పార్టీ అన్నీ వర్గాలకు, అన్ని కులాల కు సమన్యాయం చేస్తుంది



**మహబూబ్ నగర్ ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ఇక నుంచి కౌన్సెల్ సభ్యులు ప్రజా సంక్షేమం కోరి పనిచేస్తారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లో అభివృద్ధి ఏమాత్రం జరగలేదని, ప్రజా సంక్షేమం కోసం ఏనాడూ సమగ్రమైన చర్చ జరగలేదని, ప్రజల అవసరాలు తీర్చే ప్రయత్నం మున్సిపాలిటి కౌన్సిల్ పరిగణనలోకి తీసు కోలేదని, నామమాత్రంగా నడిచిందని, ప్రజల సమస్యల్ని గాలికి వదిలేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన మహబూబ్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ లను అందరికీ పరిచయం చేస్తూ ఆయన మాట్లాడారు. మంచి అహ్లాదకరమైన వాతావరణంలో చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ రోజు జరిగిన మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక లో బిఆర్ఎస్ కౌన్సిలర్లు తో సహా వివిధ పార్టీల కౌన్సిలర్లు సహక రించారని, అందుకు సహకరించిన అన్ని పార్టీల కౌన్సిలర్లకు ధన్య వాదాలు తెలిపారు. ఆనంద్ గౌడ్ కు అనుభవం మరియు పట్టణ సమస్యల పై అవగాహన కలిగి ఉన్నారని, ప్రజలకు సేవ చేయాలనే చిత్తశుద్ధి పట్టుదల కలిగిన వ్యక్తి అని, కాంగ్రెస్ పార్టీ తరుపున ఈ రోజు ఏకగ్రీవంగా మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైనారని, అలాగే గత మూడు పర్యాయాలు మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లో కౌన్సిలర్ గా ఎన్నికై ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి షబ్బీర్ అలీ వైస్ చైర్మన్ గా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ప్రజలకు జవాబుదారీ గా ఉండాల్సిన కౌన్సిలర్లు ఇన్నాళ్లు ప్రజలకు ఏవిధమైన సేవ చేయలేకపోయారని, ఇక నుంచి అలాంటి పరిస్థితులు లేకుండా మహబూబ్ నగర్ మున్సిపాలిటీ కౌన్సిల్ లో ప్రజల సమస్యలను కూలంకుషంగా చర్చించి, ప్రతి వార్డు లో పర్యటించి రోడ్, డ్రైనేజీ వ్యవస్థ మంచినీరు, వీధి దీపాలు ఏర్పాటు ఇంకా ప్రజలకు కావాల్సిన అనేక అవసరాలను ఎప్పటికప్పుడు తీర్చేందుకు ప్రతి కౌన్సిల్ సభ్యుడు పనోస్తారని ఆయన తెలిపారు.

మార్పు కావాలని ప్రజలు కోరుకున్నారని, వారి అభీష్టం మేరకు ఆ మార్పు కోసం మహబూబ్ నగర్ ప్రజల కోసం మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం వివిధ పార్టీలలో ఉన్న వారు అందరూ కాంగ్రెస్ పార్టీ జెండా క్రిందకు ఈరోజు రావడం చాలా సంతోషదాయకం అని ఆయన చెప్పారు. ఇప్పుడు ఉన్న కౌన్సిల్ ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజా సమస్యలపైన మాత్రమే మా సభ్యుల దృష్టి ఉంటుందని, సిద్ధాంత పరమైన విమర్శలు మాత్రమే ఉంటాయని, వ్యక్తిగత విమర్శలకు తావు ఉండదు అని ఆయన స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ప్రతి మున్సిపల్ వార్డు అభివృద్ధి కి కృషి చేస్తామని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మన మహబూబ్ నగర్ జిల్లా బిడ్డ కాబట్టి అధిక నిధులు మంజూరు చేయించి, మహబూబ్ నగర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మరియు వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ, హర్షవర్ధన్ రెడ్డి, ఎన్ పి వెంకటేష్ , చంద్రకుమార్ గౌడ్, సిజె బెనహర్ మరియు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మహ బూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ గా ఆనంద్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ గా మహ్మద్ షబ్బీర్ అహ్మద్




**మహబూబ్ నగర్ ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ గా ఆనంద్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ గా మహ్మద్ షబ్బీర్ అహ్మద్ ను సోమవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరం లో నిర్వహించిన సమావేశం లో మున్సిపల్ కౌన్సిలర్ లు ఎన్నుకున్నారు. 49 మంది కౌన్సిలర్ లు, ఎక్స్ అఫిషియో సభ్యులు స్థానిక శాసన సభ్యులు హాజరు అయ్యారు. 33 మంది సభ్యులు చేతులు లేపిమద్దతు తెలిపి చైర్మన్ గా ఆనంద్ కుమార్ గౌడ్( కాంగ్రెస్ ) ని ఎన్నుకోగా, పోటీలో ఉన్న అభ్యర్థి కె వనజ(బి.ఆర్.ఎస్) కు 14 మంది సభ్యులు మద్దతు తెలుపగా ముగ్గురు బి.జె.పి. సభ్యులు తటస్థంగా ఉన్నారువైస్ చైర్మన్ ఎన్నిక కు 47 మంది హాజరు కాగా30 మంది సభ్యులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్ కు మద్దతు తెలిపి వైస్ చైర్మన్ గా ఎన్నుకున్నారు. రావుల అనంత రెడ్డి (బి.ఆర్.ఎస్.) కు 14 మంది మద్దతు తెలుపగా ముగ్గురు బి.జె.పి సభ్యులు తటస్థంగా ఉన్నారు. అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్. కొత్తగా ఎన్నిక అయిన, మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ తో ప్రమాణ స్వీకారం చేయించారు. గత నెల 27న మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాణం నెగ్గింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ పీఠాన్ని కోల్పోయింది. బీఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లను, బీజేపీ, ఎంఐఎం కౌన్సిల ర్లను కలుపుకుని, కాంగ్రెస్ అవిశ్వాస ప్రక్రియలో విజయం సాధించింది. మున్సిపల్ కౌన్సిల్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి,అధికారులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో 6 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 10:** నారాయణపేట జిల్లా మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ దోరేపల్లి గ్రామంలో షేక్ బాబా అనే వ్యక్తి చుట్టుపక్కల ఇళ్లల్లో పి డీ ఎస్ రైస్ సేకరించి తన ఇంట్లో అక్రమంగా 6 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ నిల్వఉంచినందున పక్కా సమాచారంతో టాస్ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. సందర్భంగా మద్దూర్ ఏ ఎస్ ఐ ఉస్మాన్ మాట్లాడుతూ... డిటి గారి పంచనామా అనంతరం షేక్ బాబాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

# కోస్గి నూతన ఎస్సై గా బాధ్యతలు తీసుకున్న ఎస్సై ఎస్. శేఖర్ గౌడ్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి12** నారాయణపేట జిల్లా కోస్గి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ ఎచ్ ఓగా ఎస్సై ఎస్ శేఖర్ గౌడ్ సోమవారం రోజు బాధ్యతలు తీసుకో వడం జరిగి ంది. ఇతను ఇంతకు ముందు జోగులాంబ గద్వాల జిల్లా, విఆర్ నుండి ఈరోజు బది లీపై కోస్గి ఎస్ ఎచ్ ఓ గా రావడం జరిగింది. ఇంతకుముందు కోస్గి ఎస్సై గా ఉన్న బీ.శ్రీనివాసులు నారాయణపేట వి ఆర్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా లినూతన ఎస్ఐ ఎస్ శేఖర్ గౌడ్,మాట్లాడుతూ... కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే పిర్యాదుదారులకు సమన్వయం అందిస్తూ, సమస్యలు పరిష్కరిస్తూ,శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని అలాగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వ్యవహ రించడం జరుగుతుందని తెలిపారు.మండల ప్రజలు సహకరించాలని ఎస్సై కోరారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

: జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 12:** నారాయణపేట జిల్లా ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచిం చారు.ప్రజా వాణి సమావేశ మందిరంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు అందా యి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు



**చిట్యాల( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి12,** పద్మశాలి కుల దైవం శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలను పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు కట్కూరి నరేందర్ హాజరై మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం స్థానికులకు పండ్లు, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సామల రాజేందర్, సభ్యులు కొక్కుల రాములు, మాచర్ల సంజీవ్, చింతకింది సంపత్, చింతకింది దశరథం, ఖ్యాతం మార్కండేయ, నాగుల రమేష్, వెల్దండి సత్యనారాయణ, చింతల మహేందర్, లకు మ్ చంద్రమౌళి, ఈగ రాజేందర్, చిప్ప విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన దుగ్యాల రామచందర్ రావు



**టేకుమట్ల ఫిబ్రవరి 12 ప్రజాజ్యోతి న్యూస్** మండలంలోని సుబ్బక్క పల్లి గ్రామానికి చెందిన బీజేవైఎం యువ నాయకుడు పారిపెల్లి శ్రీకాంత్ ఇటీవల మరణించగా భూపాలపల్లి నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి ఆదేశాల మేరకు భూపాలపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రామచందర్ రావు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించి ఆర్థిక సాయం అందజేసినారు. కుటుంబ సభ్యులు ఎవరు అధైర్య పడవద్దు అని భరోసా కల్పించారు శ్రీకాంత్ కుటుంబానికి బిజెపి పార్టీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని ఏ ఆపద వచ్చిన మా దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత వరకు సహాయ సహకారాలు అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు రాజేందర్,శ్యామ్, బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత



**శాయంపేట ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి :** ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని మాజీ సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. బ్రహ్మర్షి భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని శివ మార్కండేయ ఆలయంలో భక్త మార్కండేయనికి పంచామృత అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. మార్కండేయ స్వామి వైభవ వ్రతాన్ని మార్కండేయ హోమాన్ని వేద మంత్రోచ్చారణల మధ్య ఆలయ అర్చకులు మార్త రాజకుమార్, తాటి రమేష్ ఆచార్యలు కన్నుల పండుగగా నిర్వహించారు.అనంతరం స్వామివారి విగ్రహాన్ని చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గ్రామంలోని పురవీధుల గుండా డిజె సౌండ్స్ నడుమ ఊరేగించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ వేడుకలలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్, స్థానిక సర్పంచ్ కందగట్ల రవి చేనేత సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం పాలకవర్గ సభ్యులు బూర లక్ష్మీనారాయణ దిడ్డి ప్రభాకర్ పద్మశాలి యువసేన మండల అధ్యక్షులు వడ్డేపల్లి శ్రీనివాస్ భక్తులు పాల్గొన్నారు.

## అడవి జంతువుల కోసం విద్యుత్ తీగలను అమరిస్తే కఠిన చర్యలు

-వెంకటాపురం సిఐ బండారు.కుమార్



**వెంకటాపురం ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపు రం మండలంలో అడవి జంతువులను వేటాడటానికి ఎవరైనా వ్యక్తు లు విద్యుత్తు తీగలను అమర్చినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వెంకటాపురం సీఐ బండారు.కుమార్ సోమవారం ఒక ప్రకటనను విడుదల చేశారు.అడవి జంతువులను వేటాడే వేటగాళ్లు కరెంట్ తీగలను ఏర్పాటు చేయడం వలన పంట పొలాలకు పనులకు వెళ్లే రైతులు,జంతువులు షాక్ కు గురయ్యి ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు సంభవించి అమాయకులు ప్రాణాలను కోల్పోవడం జరిగిందని తెలియజేసారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ జంతువులను వేటాడటం కోసం కరెంటు తీగలను ఏర్పాటు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.భూపాలపల్లి జిల్లాలో కూంబింగ్ ఆపరేషన్లో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్, ఆఫీసర్ అడవిలో అక్రమంగా ఏర్పాటు చేసిన కరెంట్ తీగలకు తగిలి ప్రాణాలను కోల్పోవడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఎవరైనా వ్యక్తులు ఈ విధంగా అక్రమంగా కరెంటు తీగలను ఏర్పాటు చేసినట్లు తెలిస్తే వెంటనే పోలీస్ వారికి ఈ నెంబర్ 87126 70114 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## మేడారం ట్రస్ట్ బోర్డ్‌లో

# గిరిజనేతర డైరెక్టర్లను తొలగించాలి

-జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం.సాయిదొర



**వెంకటాపురం ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో సోమవారం జీఎస్పీ అత్యవసర సమావేశం ములుగు జిల్లా అధ్యక్షులు రెగ.గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం. సాయిదొర మాట్లాడుతూ...ఆసియా ఖండంలోనే ఆదివాసీల ఇలవేల్పుల అతి పెద్ద జాతర సమ్మక్క,సారలమ్మ జాతర జరుగుతుందని ఆ జాతరను ఆదివాసీలు విజయవంతం చేయాలని ఆదివాసీలను కోరారు.మేడారం ట్రస్ట్ బోర్డులో గిరిజనేతర డైరెక్టర్ల వలన ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు దెబ్బ తినే ప్రమాదం ఉందని అందుకే మేడారం ట్రస్ట్ బోర్డులో గిరిజనేతర డైరెక్టర్లను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.మేడారం ట్రస్ట్ బోర్డులో డైరెక్టర్లుగా ఆదివాసి సంఘ నాయకులను నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.గిరిజనేతర డైరెక్టర్ల వలన ఆదివాసీల అస్తిత్వం దెబ్బ తింటుందని మేడారంలో 1/70 పార్లమెంటు చట్టానికి విరుద్ధంగా వలస గిరిజనేతరులు ఆదివాసీల భూములు, ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు.ఆదివాసి చట్టాలను అమలు కాకుండా అడ్డుపడే గిరిజనేతరులను మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లుగా ఎలా నియమిస్తారని ఆయన అన్నారు. గిరిజనేతర డైరెక్టర్లను తొలగించకపోతే జిఎస్పి ఉద్యమ బాట పడుతుందని ఆయన అన్నారు.ఈ సమావేశంలో జిఎస్పి ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం.ప్రతాప్,ప్రధాన కార్యదర్శి కనితి.వెంకటకృష్ణ, చింత.మోహన్,మట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మెను విజయవంతం చేయండి



సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు ఎండి. ఇస్మాయిల్

**సంగెం, ఫిబ్రవరి 12,(ప్రజా జ్యోతి):** ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు ఎండి ఇస్మాయిల్ అన్నారు. మండలంలోని కుంటపల్లి గ్రామంలో దేశవ్యాప్త గ్రామీణ బంద్ బిజెపి మోడీ ప్రభుత్వ రైతు కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని కోరుతూ ఈనెల 16న జరగబోయే భారత్ బంద్ కార్యక్రమాన్ని రౌండ్ టేబుల్ సమావేశం కామ్రేడ్ కార్మిక సంఘం నాయకులు దుబ్బాక రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం జిల్లా నాయకులు ఎండి ఇస్మాయిల్ హాజరై మాట్లాడుతూ కార్మిక సంఘాల జేఏసీ యాక్షన్ టీం ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 16న భారత్ బంద్ విజయవంతం చేయాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా, కార్మిక రైకంగా సమస్యలను గాలికి వదిలేసిందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు, కార్పొరేట్, పెట్టుబడుదారులకు దారా దత్తం చేస్తూ వారికి అనుగుణంగా కార్మిక చట్టాలను తెస్తుందని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ప్రభుత్వం మాటలు నీటి మూటలుగా మారి నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. కేంద్రంలో ధరలను తగ్గించడానికి పేదరికం పెరిగిపోతుందని పేదరికం తగ్గించడానికి చర్యలు తీర్చకపోవడం శోచనీయమని కనీస వేతనాలు లేక కార్మికుల బ్రతుకులు చెల్లా చెదరమవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలని, ఉపాధి హామీ పనులు ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పనులు కల్పిస్తూ, రోజుకి 600 కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ అన్ని గ్రామాల్లో వార్డుల్లో పట్టణంలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గోనె రామచందర్, రౌతు శ్రీనివాస్, అమాలి సంఘం నాయకులు గుండేటి స్వామి, వెంకన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులు

అభినందించిన వెంకటాపురం సిఐ కుమార్,ఎస్సై అశోక్



**వెంకటాపురం ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం 6వ రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్ ఆదివారం పోట పోటీగా ఉత్కంఠ భరితంగా ఏటూరునాగారం గిరిజన భవనం నందు నిర్వహించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి.సీతక్క ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఐటీడీఏ పీవో అంకిత్,డిసిడిఓ రమాదేవి, వెంకటాపురం జడ్పిటిసి పాయం.రమణ ఫోటోలను ప్రారంభించారు.ఈ టోర్నమెంట్ కు సూర్య షోటో కాన్ అకాడమీ తరఫున వెంకటాపురం మండలం నుండి 66 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ టోర్నమెంట్ లో 35 మంది గోల్డ్ మెడల్స్,14 మంది సిల్వర్ 17 మంది కాంస్య పథకాలు సాధించారు.పథకాల సాధించిన విద్యార్థిని,విద్యార్థులను సోమవారం వెంకటాపురం సిఐ కుమార్,ఎస్సై అశోక్ అభినందించారు.ఇంక ఆత్మ స్థైర్యాన్ని పెంచుకొని ఉన్నతశిఖరాలకు ఎదగాలని ప్రోత్సాహించారు.టోర్నమెంట్ ఛీఫ్ ఆర్గనైజింగ్ సూర్య షోటోకాన్ అకాడమీ ఫౌండర్ పాయం. సురేష్, ఈ పోటీలను విజయవంతం చేయడానికి స హాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాష్టర్స్ గొంది. హనుమంత్, పసుల. సూర్యనారాయణ,పూనెం. రామారావు, గొంది.స్నేహిత్, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ వల్లే కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం



**తొర్రూరు, ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి ):** కెసిఆర్ నిర్వాకం వల్లే కృష్ణా జలాల పంపకాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం కృష్ణా జలాల వాటా విషయంలో బీఆర్ఎస్ పార్టీ ద్వంద్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నీటి నీటి వాటాల్లో అన్యాయం జరిగింది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత పదేళ్లలో ఉమ్మడి రాష్ట్రం కంటే ఎక్కువ అన్యాయం చేశారన్నారు. జీఓ 203 ద్వారా రాయలసీమ ప్రాజెక్టు చేపట్టారని, దీనికి నాటి తెలంగాణ ప్రభుత్వం మౌనం వహించి ఆ ప్రాజెక్టుకు పచ్చ జెండా ఊపిందన్నారు.రాయలసీమ ప్రాజెక్టు వల్ల.. శ్రీశైలం పై ఆధారపడిన తెలంగాణ ప్రాజెక్టుల పరిస్థితి ప్రశ్నార్ధకనంగా మారాయని అన్నారు. 2014 తర్వాత.. నాటి సీఎం కేసీఆర్ 1200 టీఎంసీల నీరు బయట బేసిన్ లకు తరలించారని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చాక నీటి తరలింపు పెరిగిందన్నారు. నదీ జలాల పంపకాలు.. పరివాహక ప్రాంతం, జనాభా, సాగును దృష్టిలో పెట్టుకొని చేస్తారని, కానీ, కృష్ణా నీటి పంపకాల్లో దీనికి విరుద్ధంగా జరిగిందని అన్నారు. కృష్ణాలో తెలంగాణ పరివాహక ప్రాంతం 68శాతం ఉంటే.. కేటాయింపులు 33శాతంకు గత ప్రభుత్వం ఒప్పుకుందన్నారు. నీటి ప్రాజెక్టుల విషయంలో కెసిఆర్ చేసిన పాపాలు తెలంగాణకు శాపాలుగా మారాయన్నారు. కృష్ణా నది జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా రాబట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం హర్షనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, పెదగాని సోమయ్య మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము,తూనం రోజా, నర్కూటి గజానంద్,కాంగ్రెస్ నాయకులు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్, కందాడి అచ్చిరెడ్డి, ధర్మారపు మహేందర్,గాండ్ల సంజీవ, ధరావత్ సోమన్న,జాటోత్ రవి నాయక్, బచ్చలి లక్ష్మణ్, బి.వెంకన్న యాదవ్, జలగం రామ్మూర్తి, ప్రవీణ్, వెంకన్న మాదిగ, మహేష్ యాదవ్,అరవింద్, మనోహర్, ప్రహ్లాద రావు, రాంబాబు, భరత్,ఎనగందుల శ్రీను, దేవుడు, బొలగాని శ్రీనివాస్,మోకాటి వెంకన్న, రోహిన్ కుమార్, సంతోష్ నాయక్, కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ అరుణపై దాడి అమానుషం

**తొర్రూరు, ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి ) :** అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అరుణ పై రైతులు దాడి చేయడం అమానుషమని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు ప్రొద్దుటూరి గౌరీ శంకర్ తీవ్రంగా ఖండించారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఆర్య వైశ్యులు మార్కెట్ చైర్మన్ గా ఉండడం కొందరు జీర్ణించుకోలేక ఇలాంటి చర్యలకు పాటుపడుతున్నారని ఆరోపించారు. సమాజంలో అన్ని కులాలతో పాటు వైశ్యులకు కూడా రాజకీయాల్లో ఉండేందుకు హక్కు ఉందని అన్నారు తుకాలలో మోసాల జరిగితే గీట్టు గిట్టుబాటు ధర లబిచక పోతే చైర్మన్ కు సెక్రటరీకి కానీ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి కానీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం పాల్పడం సమంజసం కాదని అన్నారు. రైతులు ఆమెను కొట్టుకుంటూ తీసుకురావడం అమానుషమైన చర్యని అన్నారు. ఇప్పటివరకు ఎందరో అచ్చంపేట మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ లు చేసిన వారు ఉన్నారు కానీ ఏ మార్కెట్ చైర్మన్ పై కూడా దాడి చేయలేదని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేయాలని అన్నారు దోషులను శిక్షించేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టేందుకు కూడా ఆర్యవైశ్యుల సిద్ధంగా ఉన్నారని అన్నారు.



## సిపిని కలిసిన శాయంపేట రూరల్ సీఐ



**శాయంపేట ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి :** శాయంపేట నూతన సిఐగా రంజిత్ రావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిపికి పూల బొకే ను అందజేశారు. అనంతరం కమిషనర్, సిఐ కి ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం పెరిగేలా విధులు నిర్వహించాలని, సూచించారు.

## బొడ్రాయి ప్రతిస్థాపనకు భూమి పూజ



**వెంకటాపురం ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం బర్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని చిరుతపల్లి గ్రామంలో సోమవారం బొడ్రాయి ప్రతిస్థాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ ప్రతిస్థాపన కార్యక్రమానికి గ్రామ పెద్దలు,మహిళలు,పెద్ద ఎత్తున హాజరయ్యారు.గ్రామంలో భూదేవి అమ్మ వార్లు ప్రతి ఒక్కరిని చల్లగా చూడాలని అమ్మ వార్ల ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని పాడి పంటలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పూజలు నిర్వహించారు.ఊరి పొలిమేరలను దిగ్బంధన చేసుకొని దిక్కులు చుట్టు కొలత వైశాల్యానికి సెంటర్ పాయింట్ తీసుకోని అస్థలాన్ని గ్రామానికి మధ్య భాగంగా నిర్ణయించి అక్కడ బొడ్డు రాయిని శాస్త్రోక్తమైన విధి విధానాలతో పూజలు నిర్వహించారు.అనంతరం అభయాంజనేయ స్వామి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో వెంకటాపురం కాంగ్రెస్ నాయకులు బాలసాని కృష్ణార్జునరావు(శ్రీను)దాత, గ్రామ పెద్దలు అట్టం.సత్యం, కుర్సం.మల్లేష్,కోరం.రమేష్, కోరం.జానకి రావు,తాటిశెట్టి. రాజన్న,చేలే.వెంకటేష్,కుంజ. రాంకుమార్, ఇర్ప.బాబు,తెల్లం. మల్లక్క,పాయం.జయమ్మ, పిల్లలు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిట్యాల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా కొత్తపల్లి రాము



**చిట్యాల ( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 12,** చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కొత్తపల్లి రామచంద్రమూర్తి ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం రాత్రి సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగింది. సమావేశానికి సభ్యులందరూ హాజరయ్యారు. అనంతరం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొత్తపల్లి రాము తో పాటు ఉపాధ్యక్షుడిగా కాట్రేవుల ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా చింతల మహేందర్, సహాయ కార్యదర్శిగా గుర్రం శంకర్, కోశాధికారిగా వెల్దండి సత్యనారాయణ, ముఖ్య సలహాదారులుగా గజనాల మహేందర్, పుల్ల రవితేజ, కార్యవర్గ సభ్యులుగా సామల ధనంజయ, కోడెల సదానందం, బోళ్ల రాజేందర్, చింతల రాజశేఖర్, మోకిడి సతీష్ తదితరులను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని, సంఘం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సభ్యులు హామీ ఇచ్చారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం గొల్ల కురుమలను ఆదుకోవాలి

**చెవిటి వెంకన్న యాదవ్ కు వినతి పత్రం అందజేసిన రెండవ విడత గొర్రెల లబ్ధిదారులు**

తుంగతుర్తి ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)
గత కేసీఆర్ ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా డీడీలు కట్టించుకోని గొర్రెలను పంపిణీ చేయకుండా మోసం చేసిందని, తద్వారా మూడు రూపాయల వడ్డీకి అప్పులు తెచ్చి డీడీలు కట్టామని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని ఈటూరు యాదవ సంఘం



కులస్తులు సూర్యపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కు మొరపెట్టుకున్నారు. రెండవ విడత గొర్రెల లబ్ధిదారులు సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజి సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా జిల్లా నుండి అనేకమంది గొల్ల కురుమలు డీడీలు కట్టడం జరిగింది కానీ గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేయలేదని ఆవేదన చెందారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో డీడీలు కట్టిన వారికి గొర్రెలు పంపిణీ చేయాలని గత ప్రభుత్వానికి విన్నపం చేసిన పట్టించుకోలేదని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ గొల్ల కురుమలను డీడీలు కట్టించుకోని గొర్రెలు పంపిణీ చేయకుండా మోసం చేశాడని అన్నారు.
వెంటనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి డీడీలు కట్టిన గొల్ల కురుమలకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. అనంతరం వెంకన్న యాదవ్ మాట్లాడుతూ... గొర్రెల లబ్ధిదారుల సమస్యలను ఉమ్మడి జిల్లా మంత్రాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తారని తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి అదనపు కలెక్టర్

భువనగిరి,ఫిబ్రవరి12 (ప్రజాజ్యోతి న్యూస్)
సోమవారం నాడు కలెక్టరేటు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వారు ప్రజల నుండి 34 దరఖాస్తులను



స్వీకరించారు. ఇందులో రెవిన్యూ శాఖ24,జిల్లా పంచాయతీ అధికారి 5,జిల్లా ఉపాధి కల్పన శాఖ 2 మున్సిపాలిటీ,రోడ్లు భవనాల శాఖ,సాంఘికసంక్షేమ శాఖలు ఒక్కొక్కటి,చొప్పున ఉన్నాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి,పద్మజారాణి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎన్.హెచ్.ఎంలో పనిచేస్తున్న ఆల్ క్యాడర్స్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్.**

భువనగిరి,ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి న్యూస్ )
16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటిస్ ఇచ్చిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు. నేషనల్ హెల్త్ మిషన్ స్కీం లో పనిచేస్తున్న ఆల్ క్యాడర్స్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి, పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీ యూసీ రాష్ట్ర కార్యదర్శి,ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున డిఎం %డ%హెచ్ఓ కార్యాలయంలో ఈ నెల



16 ఫిబ్రవరి 2024న జరిగే దేశవ్యాప్త సమ్మెకు కు సంబంధించిన సమ్మె నోటీస్ ను డి ఈ ఓ లతో కలిసి డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ పరిపూర్ణ చారీ కి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ ఎన్.హెచ్. ఎం.స్కీమ్ ఉద్యోగులను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని అప్ప టివరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ,హెల్త్ కార్డ్స్ ఇవ్వాలనీ,ఎన్. హెచ్.ఎం. ఉద్యోగులకు రెండు నెలల వేతనాలు అనగా డిసెంబర్, జనవరి వేతనాలు వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. 16వ రోజు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా డి. హెచ్ కార్యాలయం కోటి హైదరాబాద్ వద్ద జరిగే ఒక రోజు సమ్మెలో అల్ క్యాడర్స్ ఉద్యోగులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఎన్. హెచ్.ఎం ఉద్యోగుల క్యాలెండర్ ను డిఎంహెచ్ఓ చేతుల మీదుగా ఆవిష్క రించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ శిల్పిని, ప్రోగ్రాం ఆఫీసర్ సుమంత్ కళ్యాణ్,ఏ.ఎస్.ఓ జమాల్ షరీఫ్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు డి.ఈ.ఓ లు వినోద్ కుమార్,దుర్గా సరిత,సౌజన్య శ్రీదేవి,రమేష్,మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్లపై ప్రభుత్వాల నిర్లక్ష్యం తగదు..?

**పాఠశాలలో ఆర్ట్ క్రాఫ్ట్ ఉద్యోగ నియామకాలు చేపట్టాలి**

**గ్రీవెన్స్ డే లో కలెక్టర్ వినతిపత్రం చేసిన ఆర్ట్ క్రాఫ్ట్ నిరుద్యోగ అభ్యర్థులు**

తుంగతుర్తి ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)
ముప్పై సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్ట్, క్రాఫ్ట్ విద్యను నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నాయనీ తద్వారా నిరుద్యోగ అభ్యర్థుల జీవితాలు దుర్భరంగా తయారయ్యిందనీ ఆర్ట్ క్రాఫ్ట్ ఉద్యోగ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో గ్రీవెన్స్ డే సందర్భంగా జాయింట్ కలెక్టర్ ప్రియాంక కు జిల్లా వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మూడు దశాబ్దా లకు పూర్వం ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ డ్రాయింగ్, లలితక ళలు, మ్యూజిక్, టైలరింగ్, కుట్లు, అల్లికలు, మెకానిజం, ఎలక్ట్రీ షియన్ మొదలగు నైపుణ్యతలను నేర్పించేవారనీ తద్వారా ఉన్నత చదువులు చదవలేని పేద విద్యార్థులు సైతం



తమ కాళ్లపై తామే నిలబడేవారన్నారు. ప్రతీ డీఎస్సీ ద్వారా ఖాళీలను పూర్తి చేసేవారనీ కానీ మూడు దశాబ్దాలుగా ఖాళీ స్థానాలను ఖాళీగానే చూపుతురాన్నరనీ అన్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోయినప్పటికి ప్రతీ సంవత్సరం లోయర్, హయ్యర్ పరీక్షలు నిర్వహించి ప్రతీ వేసవిలో టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ సర్టిఫికెట్ కోర్సు(టీటీసీ) నిర్వహిస్తున్నారన్నారు. ఈ సర్టిఫికెట్లు ఉన్నప్పటికి ఏమాత్రం ఉపయోగంలో ఉండవు. ఉపాధి మార్గాన్ని చూపించాలనే ఆలోచన కూడా ప్రభుత్వాలు ఏనాడు చేయలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక, ప్రాథ మికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు కస్తూర్బా, ఆదర్శ, ఆశ్రమ, గురు కుల, నవోదయ విద్యాలయాల్లో నియామకాలు చేపట్టి మమ్మల్ని ఆదుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో శ్రావణ్ కుమార్, ఎల్లయ్య,రాణి, లక్ష్మి, కల్పన, ఉమా, స్వరూప, నాగమణి,సంధ్యారాణి, రమ, ఉమా రాణి, సుజాత తదితరులున్నారు.

# కేసీఆర్ సభను అడ్డుకొని తీరుతాం

- డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్
- దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందే కేసీఆర్
- లక్షల కోట్ల అవినీతి బయటపడకుండా
- కృష్ణా జలాల పేరిట వంచన డ్రామాకు తెర



మిర్యాలగూడ, ఫిబ్రవరి 12, ( ప్రజా జ్యోతి ):
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం నల్లగొండలో తలపెట్టిన బహిరంగ సభను అడ్డుకుంటామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ హెచ్చరించారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందే కేసీఆర్ అని అన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ వంటి ప్రాజెక్టుల పేరిట లక్షల కోట్ల అవినీతికి పాల్పడింది కేసీఆర్, కుటుంబ సభ్యులే అని ఆరోపించారు. తమ అవినీతి ఎక్కడ బయట పడుతుందోనని కృష్ణా జలాల పేరిట రాజకీయ దురుద్దేశంతో అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు. ఏపీ సీఎం జగన్ తో చీకటి ఒప్పందాలు చేసుకొని కృష్ణా జలాలను అప్పనంగా ఆంధ్రా కు కట్టబెట్టింది,ప్రాజెక్ట్ లను కేంద్ర జల సంఘానికి అప్పగించిందే కేసీఆర్ అని, అసెంబ్లీ సాక్షిగా తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధారాలతో కేసీఆర్ బండారం బయటపెట్టారని గుర్తు చేశారు. రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్ మాట్లాడుతూ ప్రాజెక్టుల పేరుతో కెసిఆర్ రాష్ట్రాన్ని దోచుకుంటే లిఫ్టుల పేరుతో మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు వందల కోట్లు వెనకేసుకున్నాడని ఆరోపించారు. ఆయన గొప్పగా చెప్పుకున్న ఏ ఒక్క ఎత్తిపోతల పథకం పూర్తయిన పాపాన పోలేదని అన్నారు. త్వరలోనే తమ ప్రభుత్వంబి ఆర్ ఎస్ అవినీతిపై విచారణ చేపడుతుందని,కెసిఆర్ కుటుంబంతోపాటు భాస్కర్ రావు కూడా జైలు పాలు కాక తప్పదని అన్నారు. బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షుడు తలకొప్పుల సైదులు మాట్లాడుతూ 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని నిర్వీర్యం చేసి, ధరణి పేరుతో 650 ఎకరాలు అక్రమంగా పొందిన కల్వకుంట్ల కుటుంబం,బి ఆర్ఎస్ నాయకులు 60 రోజులు కూడా పూర్తి చేసుకోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయటం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే నాలుగు పూర్తి చేశామని, మరో రెండు గ్యారెంటీలు వందరోజుల లోపు పూర్తి చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. మరోసారి కృష్ణాజలాల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న కెసిఆర్ ను ప్రజలు జిల్లాలోకి అడుగుపెట్టకుండా తరమాలని కోరారు. ఈ కార్యక్రమంలోసీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ నర్సిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్,పొదిల శ్రీనివాస్,పైడిమర్రి నరసింహారావు,మండల పార్టీ అధ్యక్షులుమాలి కాంతారెడ్డి, గడ్డ వేణుగోపాల్ రెడ్డి, కాకునూరి బసవయ్య గౌడ్, తంగేళ్ల సత్తిరెడ్డి, పోలగాని వెంకటేష్ గౌడ్,బొంగర్ల వినోద్,సురేష్,హరికృష్ణ,ఇమ్రాన్,తదితరులు పాల్గొన్నారు.

# గుంటి పిచ్చయ్యకు ఎస్వీ రంగారావు స్మారక రంగస్థల అవార్డు

మఠంపల్లి ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి
హైదరాబాద్ చిక్కడపల్లి లో త్యాగ రాయగాన సభ మెయిన్ హాల్లో వంశీ ఇంటర్నేషనల్ వారి ఆశీస్సులతో కళానిలయం సాంస్కృతిక సంఘ సేవ సంస్థ ఆధ్వర్యంలో జంధ్యాల 73వ జయంతి ని పురస్కరించుకొని జరిగిన సాహితీ వేడుకలలో సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన కళామ తల్లి ముద్దుబిడ్డ సీనియర్ రంగస్థల నటులు డాక్టర్ గుంటి పిచ్చయ్య కు విశ్వవిఖ్యాతి నటసార్వభౌమ నవరస నటుడు ఎస్వి రంగారావు స్మారక రంగస్థల అవార్డును ప్రముఖ సినీ హీరో హరీష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు సినీ హీరో హరీష్ చేతుల మీదుగా డాక్టర్ గుంటి పిచ్చయ్యకు ప్రధానం చేశారు. డాక్టర్ గుంటి పిచ్చయ్య



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం చైర్మన్ పి విజయ బాబు కళాబ్రహ్మ శిరోమణి వంశీ ఆర్ట్స్ అధినేత డాక్టర్ వంశీ రామరాజు,విశ్రాంత డివిజనల్ పోలీస్ అధికారి సుంకర సత్యనారాయణ,పారిజాత హాజరై డాక్టర్ గుంటి పిచ్చయ్య కళా రంగానికి చేస్తున్న విశిష్ట కళ,సాంస్కృతిక,సామాజిక,సాహితి సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన గాయకులు వల్లంపట్ల అబ్రహం దాచేపల్లి లక్ష్మి పుట్టలదుర్గ సామాజిక కార్యకర్త ఆర్టిస్టు దడిపల్లి వెంకట్ కవులు,కళాకారులు, రచయితలు,ఆధ్యాత్మికవేత్తలు, సాహిత్య అభిమానులు, కళాపోషకులు హర్షం వ్యక్తం చేసినారు. సేవలను గుర్తించి అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానించినారు. డాక్టర్ గుంటి పిచ్చయ్య ఈ అవార్డు స్వీకరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని కళా ఉత్సవాలలో పాల్గొని అద్భుతంగా ప్రదర్శనలు నిర్వహిస్తానన్నారు. జూనియర్ కళాకారులను నా వంతుగా ప్రోత్సహిస్తానన్నారు. ఆయన ఈ అవార్డు స్వీకరించిన సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన హెూప్ స్వచ్ఛంద సేవా సమితి మరియు సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి దైద వెంకన్న అనిత కవి,రచయిత,హమీద్ ఖాన్

# అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నాం

తుర్కపల్లి మండలం, ఫిబ్రవరి12 (ప్రజా జ్యోతి )
బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదాద్రిలో మంజూరైన మెడికల్ కాలేజ్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ కు తీసుకెళ్తున్నారని బిఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఇట్టి విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. యాదాద్రిలో మంజూరైన కాలేజీ ని యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో 20 ఎకరాల స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించి కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరంలో యాదాద్రిలో మంజూరైన కాలేజీని బిఆర్ఎస్ నాయకులు ఎందుకు నిర్మించలేదని అన్నారు. యాదాద్రి లోనే కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కాలేజీ నిర్మాణం కచ్చితంగా చేపట్టి తీరుతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ ,డిసిసి ఉపాధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, తుర్కపల్లి మాజీ సర్పంచ్ సోమోల వెంకటేశం ,నాయకులు బొల్లారం జగదీష్, వల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు



## ఆర్యవైశ్య మహిళా చైర్మన్ పై దాడి అమానుషం

**ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్**

తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి)
అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆర్యవైశ్య మహిళ ముద్దుబిడ్డ వై కొంతమంది రైతులు మార్కెట్లో గిట్టుబాటు ధర లభించే లేదని నేపముతో



దుర్భాషలాడుతూ నడి రోడ్డుమీద మహిళను వివక్షతో ,గుంజుకు వెళ్లడం అమానుషం, దారుణమని దీన్ని ఖండిస్తున్నామని తుంగతుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ అన్నారు. రాజ్యాంగబద్ధంగా మహిళలకు ఎన్నో హక్కులు కల్పిస్తున్న తరుణంలో ఒక ఆర్యవైశ్య మహిళ చూడకుండా, వివక్షకు గురి చేయడం చట్టారిత్యా నేరము దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిగిన సంఘటనపై విచారణ జరిపించాలని ఆర్యవైశ్యులు కోరుతున్నారు. సమావేశంలో ఆర్యవైశ్య నాయకుడు ఓరుగంటి సత్యనారాయణ బండారు దయాకర్ ఈగ నాగన్న వెంకన్న తల్లాడ కేదారి తల్లాడ సూర్య కళ తదితరులు పాల్గొన్నారు

## మోతె నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన యాదవేందర్ రెడ్డి

మోతె ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి ):
మోతె మండల నూతన ఎస్సైగా యాదవేందర్ రెడ్డి రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా



అయన మాట్లాడుతూ... స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధుల సహకారంతో ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవహరించి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రజల భాగస్వామ్యంతో శాంతి భద్రత పరిరక్షణకు పాటుపడతానని తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై దేగల వెంకటేశ్వర్లు బదిలీపై సూర్యపేట వెళ్లారు.

## మెడికల్ కాలేజ్ తరలించడం పై బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

భువనగిరి,ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి న్యూస్)
గత బిఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లాకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కేటాయించిన మెడికల్ కాలేజీని కాంగ్రెస్ ప్రభుత్వం కుంటి సాకులతో,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సొంత నియోజ కవర్గమైన కోడంగల్ కి తరలించడానికి



ప్రయత్నిస్తున్న విధానాన్ని తప్పుపడుతూ ప్రిన్స్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ మా యాదాద్రి భువనగిరి జిల్లాకు కేటాయించిన మెడికల్ కాలేజీని మాకే కావాలని,లేనిపక్షంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను నియోజ కవర్గాలలో తిరగకుండా అడ్డుకుంటామని అలాగే యాదాద్రి కి మంజూరైనా మెడికల్ కళాశాలను వెనక్కి ఇవ్వకపోతేతగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కౌన్సిలర్లు,కోఆప్షన్ నెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలి

మోతె ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి ):
మండల పరిధిలోని నామవారం గ్రామానికి చెందిన కీసర విజయపాల్ రెడ్డి స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆలోచనతో పదివేల రూపాయల విలువ చేసే ఆట వస్తువులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, విజయపాల్ రెడ్డి సన్మానించిన అనంతరం మాట్లాడుతూ.... క్రీడలు మానసిక ఉత్సాహానికి దోహదపడతాయి అని పేర్కొన్నారు. యువత క్రీడల్లో ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. విద్యార్థులు యువకులకు క్రీడలపై ఆసక్తి ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాలు సరైన సౌకర్యాలు లేక క్రీడలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్ధన్ కాంప్లెక్స్, ఆనంద కిషోర్ , ఉపాధ్యాయులు డేవిడ్, సురేష్ కుమార్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘర్ వాపసి అయిన సుమీర్ అహ్మద్

- బీఆర్ఎస్‌ను విడిచి కాంగ్రెస్‌లో జయిన్

- మహమ్మద్ అలీ షబ్బీర్, మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి ఆహ్వానం



(ప్రజా జ్యోతి, నందిపేట్ /నిజామాబాద్) టిఆర్ఎస్ సీనియర్ నేత ఏక్టివ్ లీడర్ సుమీర్ అహ్మద్ బి ఆర్ ఎస్ పార్టీని వీడిచి ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుడు మొహమ్మద్ అలీ షబ్బీర్, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరి ఘర్ వాపసి అయ్యారు. ఈ సందర్భంగా మొహమ్మద్ అలీ షబ్బీర్ -మహేష్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ తమ పాత మిత్రుడు అనివార్య కారణాల టిఆర్ఎస్ పార్టీలో చేరినప్పటికీ అక్కడ ఆయనకు గాని ముస్లిం మైనార్టీలకు గాని గుర్తింపు దక్కలేదని కాంగ్రెస్ పార్టీతోనే మైనార్టీలకు గుర్తింపు ఉంటుందని నమ్మకంతో మళ్లీ ఘర్ వాపసి అయి తమ సొంత పార్టీ అయిన కాంగ్రెస్ చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు, తమ పాత మిత్రుడు తమతో మల్లి కలిసి రావడం శుభసూచకం అన్నారు.

**కాంగ్రెస్ పార్టీతోనే తన ప్రయాణం**

టిఆర్ఎస్ ను వీడిచి తన సొంత ఇంటి పార్టీ అయిన కాంగ్రెస్‌లో చేరడం అంటే తన సొంత ఇంటికి తిరిగి వచ్చినట్లు ఉందని ఆనందం వ్యక్తం చేశారు. 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన కాంగ్రెస్ పార్టీ తోనే ముస్లిం ల అభివృద్ధి జరుగుతుందని నమ్మకం తో పాటు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధి అవుతుందని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు.జిల్లా లోని 5 అసెంబ్లీ నియోజక వర్గా పరిధిలోని ముస్లింలలో సుమీర్ అహ్మద్ కు మంచి పట్టు ఉంది, దింతో రానున్న పార్లమెంట్ ఎన్నికలో ముస్లింల ఓటు బ్యాంకు ను పూర్తిగా కాంగ్రెస్ వైపు మల్లింపు దిశగా సీనియర్ నాయకులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, అడ్వొకేట్ నజీబ్ అలీ, పాపా ఖాన్, ఖాజా ఫక్రోద్దీన్, ఉబెడ్ బిన్ హందన్ తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ వారోత్సవాలపై గ్రామంలో ర్యాలీ



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12: గ్రామాలలో ప్రత్యేకంగా పరిశుద్ధ వారోత్సవాలను నిర్వహించాలని ఆదేశాల మేరకు కార్యక్రమాలను చేపడుతున్నట్లు ప్రత్యేక అధికారి, డి ఈ ముని నాయక్ తెలిపారు. సోమవారం రెంజల్ మండలంలోని నీల గ్రామంలో వారోత్సవాల భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహనను కల్పించారు. ప్రజలు తమ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంకుడు గుంతలను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామంలో ఉన్నటువంటి మురికి కాలువలను ప్రత్యేక కార్మికుల చేత శుభ్రం చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి, కరోబార్ రమేష్, క్షేత్ర సహాయకులు నారాయణ, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

## నిరంతరం ప్రజల కోసం
# శ్రమించిన నాయకుడు ఎలమంచలి శ్రీనివాసరావు

- ఘనంగా ఎలమంచలి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



రుద్రూర్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) : రాష్ట్ర మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను సోమవారం రుద్రూర్ మండల కేంద్రంలోని అక్బర్ నగర్ గ్రామంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పూలమాలలు, శాలువాతో ఆయనను సత్కరించి ఆయన జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. నిరంతరం ప్రజల కోసం శ్రమించిన నాయకుడు, ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని నిలబెట్టుకున్న నాయకుడు యలమంచలి శ్రీనివాస్ రావు అని తిగుల్ల రాజా వరప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో తిగుల్లా రాజా వరప్రసాద్, తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సయ్యద్ ముల్తాని, మొహమ్మద్ ఇక్రమ్,రాజ్ కుమార్,సాయి కుమార్, మైముద్,ముజ్జు ,సాదిక్, సమీర్, మోబిన్, ఫుర్ ఖాన్,అన్సర్,సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తుల వద్ద అప్రమత్తంగా ఉండాలి



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12 : గ్రామాలలో మరియు పాఠశాల పరిసర ప్రాంతాలలో గుర్తుతెలియని వ్యక్తుల వద్ద ఎటువంటి వస్తువులను కానీ తినుబండారాలను కానీ తీసుకోవద్దని అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఉదయ్ కుమార్ సూచించారు. సోమవారం రెంజల్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థులు గుర్తుతెలియని వ్యక్తులను కనిపించినట్లయితే పాఠశాల యాజమాన్యానికి, పోలీసులకు సమాచారాన్ని అందించాలన్నారు. ఇటీవల కాలంలో చిన్నారులను కిడ్నాప్ చేయడం జరుగుతుందని, గుర్తు తెలియని వ్యక్తులు తినుబండారాలను గాని ఇతర వస్తువులు ఇచ్చినట్లయితే వాటిని తీసుకోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. పాఠశాలకు వచ్చి పోయే సమయంలో జాగ్రత్తగా ఉంటూ తెలిసిన వారి మరియు కుటుంబీకులతోనే ప్రయాణాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ,పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు ఘనంగా సన్మానం



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12 : రెంజల్ మండల అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహించి నటువంటి ఎంపీడీవో శంకర్ బదిలీపై వెళ్లడంతో ఆయనను ఘనంగా సన్మానించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ గౌసుద్దీన్, పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, క్షేత్ర సహాయకులు బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో శంకర్ ను పూలమాల,శాలువా బొకేతో ఘనంగా సన్మానించారు. రెండు సంవత్సరాలు విధులు నిర్వహించిన ఎంపీడీవో బదిలీపై వెళ్లడంతో బాధాకరంగా ఉందని అధికారులు అన్నారు. విధి నిర్వహణలో బదిలీలు సర్వసాధారణమని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, క్షేత్ర సహాయకులు తదితరులు ఉన్నారు.

# మార్కెట్ యాడ్ షెడ్ ప్రారంభించిన మేనేజర్



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12 : వినియోగదారులకు వ్యాపారస్తులకు అనుగుణంగా ఉండేందుకై మార్కెట్ యార్డ్ షెడ్డును నిర్మాణం చేపట్టడం హర్షనీయమని నా బర్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల అన్నారు. సోమవారం రెంజల్ మండలంలోని సాతాపూర్ మార్కెట్ యార్డులో ఇటీవల నూతనంగా నిర్మించినటువంటి మార్కెట్ షెడ్డు ఆమె ప్రారంభించారు. వ్యాపారస్తులకు వినియోగదారులకు సౌకర్యవంతంగా ఉండేందుకు ద్వారా నా బర్డ్ నిధులు మంజూరు చేసి, షెడ్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, దీనిని వ్యాపారస్తులు టెండర్ ద్వారా తీసుకొని వ్యాపారాలు కొనసాగించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ప్రవీణ్, జడ్పిటిసి మేక విజయ, ప్రత్యేక అధికారి ఎంపీఓ గౌస్ ఉద్దీన్, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ మాజీ సర్పంచ్ లు ఎకర్ పాషా, జావిదోద్దిన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ వెంకటేశ్వర దేవస్థానం
# ఈనెల 14న దుకాణాల సాముదాయాల వేలం

- ఈవో ప్రభు గుప్తా

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 12 కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రంలోని శ్రీ వీర హనుమాన్ వెంకటేశ్వర దేవస్థానం యొక్క దుకాణాల సముదాయాలను అక్కాపూర్ రోడ్డు వైపు ఉన్న 20 దుకాణాలలో 18 దుకాణాలకు 14-2 -న ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం ద్వారా దుకాణాలను వేలంకు ఆలయం తరఫున తెలపడం జరిగింది. బహిరంగ వేలంలో పాల్గొనేవారు. పదివేల రూపాయలు చెల్లించవలెను. లక్ష రూపాయల డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవలెను అదేవిధంగా ఈ యొక్క దుకాణాలను రెండు సంవత్సరాలు మాత్రమే చెల్లుబాటు అయ్యే విధంగా వేలం వేయబడుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రభు గుప్తా తెలిపారు. మిగతా వివరాలకు దేవస్థానం నందు సంప్రదించగలరని పత్రిక ద్వారా తెలిపారు.

## మాజీమంత్రి షబ్బీర్ అలీని
# కలిసిన కామారెడ్డి ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గం



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 12. తెలంగాణ రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కొత్తగా ఎన్నికైన చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు షబ్బీర్ అలీ కి పలు సమస్యలను వివరించారు.కామారెడ్డి పట్టణంలో వర్తకుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని షబ్బీర్ అలీ అన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ ని చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు సత్కరించారు.

# మాజీ ప్రధాని పీవీకి భారతరత్న హర్షణీయం

- మండల మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు నాగరాజ్ గౌడ్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 12. తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడంపై మండల మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవీ నరసింహారావు రాజనీతిజ్ఞుడు, ఉన్నత రాజకీయ, నైతిక విలువలు కలిగిన పండితుడని ఆయనకు అత్యున్నత పౌర పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించటం తెలంగాణ ప్రజలందరికీ గౌరవమన్నారు. తెలుగోడి గొప్పతనాన్ని వెలుగెత్తి చాటిన వ్యక్తని రాజకీయంగానే కాకుండా కళా సాహిత్యంలో కూడా మంచిపట్టున్న ఆయన వేయి పడగాలు అనే నవలను హిందీలో అనువదించినందుకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందారని పేర్కొన్నారు ఆయన భారత దేశ ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడయ్యాయడని ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించడంలో ఆయన చేసిన సేవలు అద్భుతం అని విప్లవాత్మకంగా ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టడం ద్వారా దేశస్థితిగతులను మార్చిన ఘనత పీవీ నరసింహారావుకే దక్కిందని ఆర్థిక సంస్కరణల్లో ఆయన కీలక పాత్ర పోషించారని బహు భాషా కోవిదుడిగానూ మంచి గుర్తింపు ఉందన్నారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో నాడు పీవీకి భారతరత్న ఇవ్వాలని మొదటిసారిగా డిమాండ్ చెయ్యడమే కాకుండా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన ఘనత కేసీఆర్‌దేనని నాగరాజ్ గౌడ్ గుర్తు చేసారు. స్వరాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో వివిధ కార్యక్రమాల ద్వారా పీవీకి ఘనమైన నివాళిని అర్పించింది బీఆర్ఎస్ పార్టీ అని చెప్పారు. వారి శతజయంతి వేడుకలని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడమే కాకుండా హైదరాబాద్‌లో పీవీ విగ్రహ ఏర్పాటు ఘనత కూడా కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పీవీకి భారతరత్న ప్రకటించి నందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# పల్లె ప్రకృతి వనంలో విషపూరిత చెట్లు



బిచ్కుంద ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనం ట్యాంక్ బండ్ పైన విచ్చలవిడిగా విషపూరిత కోనో కార్పస్ మొక్కలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో హరితహారంలో భాగంగా విషపూరిత కోనో కార్పస్ చెట్లను విరివిగా నాటారు. ప్రభుత్వం వీటిని హరితహారంలో నాటోద్దని అధికారులకు ఆదేశాలు జారీచేసినప్పటికిని కేవలం సుందరీకరణ కోసం ఈ మొక్కలను నాటడం గమనార్హం. ఈ మొక్కలు డ్రైనేజీ, భూగర్భ జలాలు బోరుబావులకు ,నాశనం చేస్తాయి. వీటివల్ల ఏర్పడే పుప్పడి వల్ల ప్రజలకు ఎలర్జీ వస్తుంది. అతి తక్కువ సమయంలో తొందరగ అతి వేగంగా పెరుగుదలకు ,సుందరీ కరణ కోసం వాడుతున్నారు. కానీ ఈ మొక్కల వల్ల కలిగే నష్టాలను ఎవరు గమనించకపోవడం చర్చనీయాంశంగా మారింది. కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం లో పల్లె ప్రకృతి వనం ట్యాంక్బండ్ పైన ఈ మొక్కలను విరివిగా నాటారు. అలాగే పలు గ్రామాలలోని రహదారుల గుండా కొనో కార్పస్ మొక్కలను నాటారు .కొనో కార్పస్ నాటిన మొక్కలను నిషేధించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఉన్నప్పటికిని అప్పటి పంచాయతీ పాలకవర్గం నిర్లక్ష్యం వహించడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ చెట్లు విషపూరితమైనవిగా భావిస్తున్నారు, మొక్కలతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు ,వాటి యొక్క ఆకులను వాసన చూసిన వాటిని తాకిన,చాలా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. సాధ్యమైనంత వరకు దూరంగా ఉండటమే మంచిదని నిపుణులు భావిస్తున్నారు. వాటి యొక్క ఆకులు మొక్కలను చూడడానికే పనిచేస్తుంది. వేర్లు చాలా బలమైనవిగా భూమిలో 80 మీటర్ల వరకు లోతులో పాతుకు పోతాయి వేర్లతో భూగర్భ జలాలు ఎక్కువగా తీసుకుంటాయి, భూమిలో ఉన్న మంచినీళ్లు ,డ్రైనేజీ, వేరే నిర్మాణాలకు కూడా ఆటంకం కలిగిస్తుంటాయి . ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొనో కార్పస్ మొక్కలను తొలగించి వీటికి బదులుగా, వేప, కానుగా,వేరే మొక్కలను నాటాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉచిత విద్యుత్ పతక వివరాలు సేకరణ



(ప్రజాజ్యోతి, నందిపేట్) కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ఆరు గ్యారెంటీ ల పథకాలలో భాగంగా సోమవారం గంగాసముందర్ గ్రామంలో 200 యూనిట్ల ఉచిత కరెంటు పథక లబ్ది దారుల పరిశలన కార్యక్రమంలో భాగంగ ఇంటి ఇంటికి తిరిగి అధికారులు వివరాలు సేకరించారు. విద్యుత్తు మీటరు ఎవరి పేరు మీద ఉందో తెలుసుకొని వారి ఆధార్, రేషన్ కార్డు, ఫోన్ నంబర్లను ఐఆర్ మిషన్లో అప్లోడ్ చేస్తున్నారు. ఇళ్లలో అద్దెకు ఉండేవారి వివరాలు కూడా సేకరిస్తున్నారు. ఈ ప్రక్రియ ఫిబ్రవరి 15వ తేదీలోపు పూర్తి చేయాలని - విద్యుత్తు శాఖ అదికారులు లైన్మెన్లు. ఏజెన్సీ బిల్లింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఏఈ , లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్ లతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీరామ్ మహిపాల్ చారి శ్రీకాంత్ రవి వినయ్ జోగు సాయన్న చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



రుద్రూర్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) : మార్కండేయ జయంతిని పురస్కరించుకొని రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ మందిరంలో పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో రుద్రూర్ మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, భక్తులతో ఆలయం కిటకిటలాడింది. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం సభ్యులు, మహిళలు భక్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో దూకి
# ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు

రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12 : కందకుర్తి గోదావరి నదిలో యువకుడు దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే నిజామాబాద్ జిల్లా బోధన్ లోని రాకాసిపేట్ చెందినటువంటి సయ్యద్ కలిముల్లా ( 33) అనే వ్యక్తి గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య సయ్యద్ సుల్తానా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లయితే తెలిపారు. మృతుడు గత కొంతకాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండగా దానిలో నష్టపోవడంతో అప్పుల పాలు కావడంతో వాటిని తీర్చలేక, మనస్థాపానికి గురై ఆదివారం రోజున సాయంత్రం సమయంలో గోదావరి నదిపై బైకు మరియు సామాగ్రిని ఉంచి, నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడని, ఆయన మృత్తిపై ఎటువంటి అనుమానం లేదని భార్య ఫిర్యాదులు పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని బోధన్ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## రెంజల్ ఎంపీడీవో శంకర్ బదిలీ,
# ఇన్చార్జిగా ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరణ



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12 : రెంజల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహించినటువంటి బి శంకర్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఇంచార్జ్ ఎంపీడీవో గా సూపర్డెంట్ శ్రీనివాస్ బాధ్యతలను స్వీకరించారు. సోమవారం కార్యాలయంలో ఎంపీడీవో బాధ్యతల నుండి శంకర్ తప్పుకొగ సంగారెడ్డికి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఇంచార్జ్ ఎంపీడీవో బాధ్యతలను శ్రీనివాస్ స్వీకరించారు. ఎంపీడీవో శంకర్ ఎడపల్లి నుండి డిప్యూటేషన్ పై రెంజల్ ఎంపీడీవో గా వచ్చి విధులు నిర్వహించి మండలంలోని ప్రజలకు నాయకులకు అధికారులకు కలుపుకొని విధులు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ గౌసుద్దీన్ సిబ్బంది ఉన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12 : అక్రమంగా రవాణా చేస్తున్నటువంటి ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. రెంజల్ మండలంలోని నీలా గ్రామంలోనీ శివారులో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక ట్రాక్టర్లు అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి ట్రాక్టర్లు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేపడితే చట్టపరమైన చర్యలు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు. ఇసుక ట్రాక్టర్లు తాహసిల్దార్ కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి సర్పంచుల సేవలు వెలకట్టలేనివి

- మాజీ సర్పంచులకు సన్మానం



**మనోహరాబాద్,ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి)** గ్రామాల అభివృద్ధికి సర్పంచులు తీసిన సేవలు మరువరని మనోహరాబాద్ మండల ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ విట్టల్ రెడ్డి తెలిపారు. మనోహరబాద్ మండల సర్వసభ్య సమావేశం వైయస్ ఎంపీపీ విటల్ రెడ్డి ఎంపీడీవో యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఇటీవల సర్పంచులు పదవి ముగియడంతో వారిని ప్రత్యేక సమావేశంలో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామల అభివృద్ధికి కరోనా సమయంలో గ్రామ ప్రజలకు అండగా ఉండి ప్రత్యేక సేవలు అందించాలని వారి సేవలను ప్రజలు మర్చిపోరని అన్నారు. అభివృద్ధి గతంలో ఎన్నడలేని విధంగా ప్రతి పనులు చేశారు. గత 50 ఏళ్ల కాలంలో జరగనంత అభివృద్ధి పనులు ప్రతి గ్రామానికి క్రీడా ప్రాంగణము డంపింగ్ యార్డ్ స్మశాన వాటిక పల్లె ప్రకృతి ఉన్నాము.హరితహారం పరిసరాల అభివృద్ధి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు.అనంతరం బదిలీ అయిన ఎంపిటివో యాదగిరి రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ సర్పంచులు స్పెషల్ అధికారులకు గ్రామ సెక్రెటరీలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మల్లేష్ రేణుక ఆంజనేయులు ప్రభావతి పెంటయ్య నరసింహులు, పూల అర్జున్, మాధవ రెడ్డి, పంజ లక్ష్మి, పల్లపు స్వరూప, పార్వతి మల్లేశం, ఎంపీటీసీలు లతా వెంకట్ గౌడ్, స్వర్ణలత వెంకటేశం ఆయా గ్రామ సెక్రెటరీలు స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ స్వామి జయంతి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12:** మండల కేంద్రమైన కౌడిపల్లి లో చేనేత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీమార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిశ్కేనర్సింలు పద్మశాలి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిశ్కేనర్సింలు, డాక్టర్ పురుషోత్తం, రిటైర్డ్ ఎస్సై పిశ్కే శెట్టయ్య మాట్లాడుతూ పద్మశాలి ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పద్మ దుర్గయ్య, పోల జనార్ధన్, సంబరపు తిరుమలేష్, భీమేష్, మంత్రి కృష్ణ, మంత్రి ఆంజనేయులు, అంకం ఆంజనేయులు, నరసింహులు, రవి, కృష్ణ, శ్రీనివాస్, ప్రభాకర్, నవీన్, పురుషోత్తం, సత్యనారాయణ, రంగేశ్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవం...



**జహీరాబాద్, ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి న్యూస్ )** సోమవారం పద్మశాలి కుల బాంధవుల ఇలవేలుపు అయిన టువంటి శ్రీ భక్త మార్కండేయ జయం తి సందర్భంగా మార్కండేశ్వరుని మందిరము నందు ఆదివారం రోజు శ్రీ భక్త మార్కండేశ్వర భజన మండలి చే రా త్రంతా భజన కార్యక్రమము నిర్వ హించినారు. సోమవారం ఉదయం శ్రీ వేణుబట్ చే సగ్గం. శ్రీనివాస్ కుటుంబ సమేతంగా వారు రుద్రా భిషేకము చేసినారు. మరియు మధ్యాహ్నం పండాల్ మార్కండేశ్వర్ చే అన్న ప్రసాధ కార్యక్రమం నిర్వహించారు. సాయంకాలం 6 గంట ల కు మందిర ప్రాంగణము నుండి రాచన్నపేట్, హనుమాన్ మందిర్, భ వాని మందిర్, చౌరస్తా మీదుగా భవాని మందిర్ వరకు రత శోభా యాత్ర వైభవంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ పద్మ శాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్, ఆధ్వర్యంలో వారి సహచర కార్యవర్గ సభ్యులందరు పద్మశాలి కుల బాంధవులందరూ పాల్గొని ఎంతో ఉత్సాహంతో ఈ మార్కండేయ జయంతి ఉత్సవాన్ని కన్నుల పండుగగా జరుపుకుని విజయవంతం చేసినారు. ఇట్టి కార్యక్రమంలో కర్దాస్ మనోహర్, పద్మ రమేష్ బాబు, కనుకుంట్ల నరసింహు లు, కొండా శివరాజ్, ఒగ్గు విట్టల్, దోమల పండరి, సగ్గం విటల్, గడ్డం పాండు, గుండ్ల మల్లయ్య, కొడపాక నాగరాజు పండాల మార్కండేశ్వర్, పగిడి మర్రి రాములు నేత,,దాసరి పండరి, కొబ్బెర లక్ష్మణ్, గూడ జగన్, గుంజేటి విజయ కుమార్, సుదర్శన్ బండారి, సుధీర్ బండారి, జట్ల శివకుమార్, అరిగే అంజన్న, కోస్గి ప్రభు, పెగడ శ్రీనివాస్, గద్దె వెంకటేశం, మరెల్లి వెంకటయ్య సగ్గం శ్రీనివాస్, మంత్రి వీరేశం, గుజ్జరి రాందాస్, గాజుల రామలింగం, ఇంజమూరి మల్లేశం, చిప్ప సత్యనారాయణ, కర్దాస్ పవన్ కుమార్, దండి విట్టల్, గద్దె నరసింహులు, సోమ దత్తాత్రి, సోమ నవీన్, దిడ్డి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# భగవన్నామస్మనంతో కష్టాలు దూరం

- ప్రజలందరూ సుఖాసంతోషాలతో జీవించాలి
- శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి
- ఎల్కల్ లో పద్మనాభస్వామి ద్వజ స్తంభ ప్రతిష్ట
- చిన్న జీయర్ స్వామికి గ్రామస్తులు ఘన స్వాగతం
- వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలి వచ్చిన భక్తులు



**రాయపోల్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** ప్రజలందరూ భగవన్నాన్మరణ చేస్తే ప్రజలు భక్తుల కష్టాలు దూరమవుతాయని ప్రజలందరు సుఖాసంతోషలతో జీవించాలని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి, ఆలయ కమిటీ వ్యవస్థాపకులు అట్లా రామకృష్ణ రెడ్డి అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని ఎల్కల్ గ్రామంలో గత మూడు రోజులుగా శ్రీ అనంత పద్మనాభ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలు చివరి రోజుల సోమవారం ఎల్కల్ గ్రామంలో ధ్వజ స్థంభ ప్రతిష్టకు వచ్చిన చిన్న జీయర్ స్వామికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆలయ అర్చకులు ఉత్సవ నిర్వాహకులు అట్లా రామకృష్ణారెడ్డి పూర్ణ కుంభంతో ఆయనను స్వాగతం పలికారు. అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో చిన్న జీయర్ స్వామి పూజలు నిర్వహించిన అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్టకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భారీ క్రేన్ సహకారంతో దేవాలయం ముందు ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ ప్రతిరోజు దేవాలయాల్లో పూజలు చేసి తమ కుటుంబాన్ని గ్రామాన్ని దేశాన్ని చల్లంగా చూడు అని ముక్కులు చెల్లించుకుంటే ఎన్ని కష్టాలు వచ్చిన దూరం అవుతాయి అన్నారు. ఆధ్యాత్మిక చింతన ప్రతి వ్యక్తిలో ఉండాలని గ్రామాల్లో అందరూ కలిసి మెలిసిగా ఉండి దేవాలయాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన గ్రామ ప్రజలకు భక్తులకు సూచించారు. ఈనెల 20 నుంచి శంషాబాద్ లో సమత కుంబు అనే ఉత్సవాలు కొనసాగుతాయని మనము ఎప్పుడైనా దేవాలయాల్లో ఒకే కంకణం చూస్తామని అక్కడ 108 దేవుళ్లకు కల్యాణ మహోత్సవాలు చేయడం జరుగుతుందని అందరూ హాజరై చూడాలని ఆయన భక్తులకు పిలుపునిచ్చారు. ఎల్కల్ గ్రామంలో పురాతన కాలంనాటి అనంత పద్మనాభ స్వామి భూమి తవ్వకాలలో బయటకు పడగా గ్రామస్తులు మంచి దేవాలయాన్ని నిర్మించి ఆలయం ముందు రాతి ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించడం పట్ల గ్రామస్తులను ఆయన అభినందించారు. దేవాలయంలో నిత్యం పూజలు చేసుకోవాలని రోజుకు ఐదు గురు చొప్పున ఆలయంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉండేందుకు కృషి చేయాలన్నారు. ఊరు చిన్నగా ఉన్నప్పటికీ భక్తి భావం గ్రామంలో ఉందన్నారు, అధ్యాయక చింతన ద్వారా ప్రతి మనిషికి ఉంటే వారి కష్టసుఖాలు పూర్తిగా తొలగిపోతాయని ఆయన పేర్కొన్నారు. ధ్వజస్తంభన ప్రతిష్టలో ఆయుష్ మాజీ రాష్ట్ర కమిషనర్ అట్లా రాజేందర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి ఎంపీటీసీ పిట్ల వెంకటయ్య, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన డిడి ఎస్ పాత పంటల జాతర



**జహీరాబాద్, ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి న్యూస్)** ఝరాసంగం మండలంలోని మాచునూర్ పచ్చశాలే లో డిడిఎస్ ఆధ్వర్యంలో పాత పంటల ముగింపు జాతర నిర్వహించారు. సోమవారం జరిగిన జాతర ఉత్సవాల్లో వివిధ శాఖలకు చెందిన అధికారులు నియోజకవర్గ పరిధిలోని మహిళ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి జాతర ప్రారంభించారు. జీవవైవిధ్య సంరక్షకులకు సన్మానం చిరాగ్ పల్లి మరియమ్మ హుస్సేల్లి గ్రామానికి చెందిన మహిళ రైతుకు నాబార్డ్ డి డి ఎం కృష్ణ తేజ సన్మానించారు. జాదవ్ సుశీలా బాయి, జంలై తండాకు చెందిన మహిళ రైతుకు రిటైడ్ ఇండియన్ ఆడిట్ అకౌంట్ సర్వీస్ ఆఫీసర్ వేదా కుమారి, సన్మానించారు. మల్లె రాములమ్మ రేజింతల్ గ్రామంకు చెందిన మహిళ రైతుకు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ భిక్షపతి సన్మానించారు. మల్లన్ రాజమ్మ అల్గోల్ గ్రామానికి చెందిన మహిళ రైతుకు నాబార్డ్ డిడిఎం తిమోతి సన్మానించారు. మొలిగేరీ మంజులమ్మ బిడకన్న గ్రామంకు చెందిన మహిళ రైతుకు వికాస ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ కిరణ్ సన్మానించారు. చిన్న రాథోడ్ జగన్ ఒంట్లేలగడ్డ తండాకు చెందిన రైతుకు సస్టేన్బుల్ అగ్రికల్చర్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ రామాంజనేయులు సన్మానించారు.బాయికట్ట నర్సమ్మ ఎల్గోయి గ్రామానికి చెందిన మహిళ రైతు కు డిడిఎస్ డైరెక్టర్ డాక్టర్ రుక్మిణి రావు సన్మానించారు. తెనుగుల జామున బడిమెళ గ్రామంకు చెందిన ఏ ఎస్ ఆర్ కు న్యాల్కల్ ఎంపిపి అంజమ్మ సన్మానించారు.జాతర లీడర్లకు సన్మానం. జనరల్ నర్సమ్మయం వినోద్ లకు యూనివర్సిటీ ప్రొఫెసర్ వినోద్ పావురాల సన్మానించారు. అనంతరం జాతర విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో డిడిఎస్ సూపర్ వైజర్లు ఎస్ నర్సింలు, పులమ్మ మాణిక్యం, కేషమ్మ రోజా, సుక్కమ్మ, మయూరి, లిడార్ నర్సమ్మ, వివిధ గ్రామాల మహిళ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి 80 లక్షలు మంజూరు



**కొల్చారం,ప్రజాజ్యోతి :** ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి కి పాటు పడేది కాంగ్రెస్ పార్టీ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ అన్నారు. సోమవారం అధ్యక్షుని ఆద్వర్యంలో పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కొల్చారం మండలానికి జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా 80 లక్షల నిధులు సిసి రోడ్లకు గాను 16 గ్రామ పంచాయతీలకు మంజూరు చేయడం జరిగిందన్నారు. అట్టి ప్రతిని అన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులకు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామాలను అభివృద్ధి పరచడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని తెలిపారు. అలాగే అసెంబ్లీలో ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో మిగిలిన కూడా బడ్జెట్ రూపొందించడం జరిగిందన్నారు.తద్వారా ఏదైతే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలుపరిచే విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి కంకణబద్ధులై పని చేస్తున్నట్టు . రాబోవు పార్లమెంట్ ఎలక్షన్ లో కూడా కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని గ్రామాలు తిరిగి ఇచ్చిన హామీలను నెరవేర్చే పార్టీ కాంగ్రెస్ కాబట్టి రానున్న ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ కొల్చారం మండలంలో అత్యధిక మెజార్టీ తెచ్చి కాంగ్రెస్ పార్టీ సత్తా చూపుతామని దిమా వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మదు సుదన్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్,రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ, కొంగోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమార్ గౌడ్, రంగంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ గౌడ్, రాజు, కొల్చారం మాజీ గ్రామ సర్పంచ్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆశన్న గారి శ్రీశైలం, ఓబీసీసెల్ నాయకులు మురళీధర్ పంతులు .డాక్టర్ బాలరాజ్ అప్పాజీపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పహాస్ నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన డా.ఉజ్వల్ రెడ్డి క్రికెట్ టోర్నీ



యువకుల్లో క్రీడా స్పూర్తిని నింపేందుకే క్రికెట్ పోటీలు డా-ఉజ్వల్‌రెడ్డి

**జహీరాబాద్, ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణములో గత నెల 26వ తేదీ నుండి జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో వివిధ గ్రామ, మండల స్థాయిలో దాదాపుగా 150 టీం లకు పైగా ఈ టోర్నీలో పాల్గొనడం జరిగింది. అదేవిధంగా బాగా రెడ్డి స్టేడియం మైదానంలో వారం రోజుల పాటు డే & నైట్ మ్యాచులు కొనసాగడం జరిగింది. డాక్టర్ ఉజ్వల్ రెడ్డి టెన్నిస్ బాల్ టోర్నమెంట్ లో విన్నరు క్యాష్ ప్రైజ్ 2,00,000 మరియు రన్నర్ క్యాష్ ప్రైజ్ 1,00,000 అదేవిధంగా మ్యాన్ ఆఫ్ ద సిరీస్ 11,000 వెయ్యిల రూపాయలు ఈ టోర్నీలో పెట్టడం జరిగింది. క్రికెట్ టోర్నీ లో ఫైనల్ కు రాయిపల్లి ( డి) మరియు జహీరాబాద్ స్టార్ సిసిలు తలపడడం జరిగింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాయిపల్లి (డి) 10 ఓవర్లలో 80 పరుగులు చేయడం జరిగింది. జహీరాబాద్ స్టార్స్ 10 ఓవర్లో కేవలం 65 పరుగులే చేయడం జరిగింది.15 పరుగుల తేడాతో రాయిపల్లి (డి) విజయం సాధించింది.ఈ టోర్నీ ఫైనల్లో విన్నర్ గా రాయిపల్లి (డి), రన్నర్ గా జహీరాబాద్ స్టార్స్ నిలవడ్డం జరిగింది. ఈ టోర్నీ కి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, మాజీమంత్రి చంద్రశేఖర్, యంపిపి గిరిధర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరాగ్ పల్లి నారాయణ రెడ్డి లు హాజరై విన్నర్, మరియు రన్నర్ లకు బహుమతులు అందజేశారు. అనంతరం ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ.... యువకుల్లో క్రీడా స్ఫూర్తి నింపేందుకే క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగిందని ఉజ్వల్ రెడ్డి అన్నారు.అదేవిధంగా గ్రామస్థాయి నుంచి క్రీడాకారులు బయటికి రావాలంటే గ్రామస్థాయిలో క్రీడల పట్ల యువతకు ఆసక్తి పెంచుకునేలా ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్స హించాలన్నారు. యువతకు చదువు తోపాటు క్రీడలు ఎంతో అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.




## మాదక ద్రవ్యాలు వినియోగించి, జీవితాలు పాడు చేసుకోవద్దు

* ట్రాఫిక్ రూల్స్ పాటించి, రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందండి
*మహిళల భద్రతే మాప్రథమ కర్తవ్యం

**జహీరాబాద్, ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణములో గల పివిఆర్ గార్డెన్లో పోలీసుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థును ఉద్దేశించి ప్రసంగించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సైబర్ నేరాల పట్ల జిల్లా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య, సైబర్ నేరాల నుండి బయట పడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు. అత్యాశకు పోయి అనవ సరంగా సైబర్ నేరాల బారిన పడ వద్దని విద్యార్థులకు సూచించారు. అమాయక ప్రజల బాలహీనతే, సైబర్ నేరాగాళ్ల బలంగా వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అందుబాటు లోకి వచ్చిన ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి ఎక్కువ అవకాశం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాల నుండి బయటపడవచ్చని, ఇంటి వద్ద పెద్దవారికి కూడా ఈ సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే 48 గంటలలోపు 1930 కు కాల కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాలు వినియోగం గురించి మాట్లాడుతూ.. డ్రగ్ మహమ్మారి బారినపడి యువత వారి అందమైన జీవితాలను పాడు చేసుకుంటున్నా రని, మాదక ద్రవ్యాలను వినియో గించడం మన దేశంలో నిషేదించడం జరిగిందని, గంజాయి పండించిన, రవాణా చేసిన, అమ్మిన, సేవించిన వారిని చట్ట రిత్యా కఠినంగా శిక్షించడం జరుగుతుందని, మాదక ద్రవ్యాలు వినియోగించినట్లు తెలిసినట్లైతే అట్టి వారిపై కేసు నమోదు చేసి, కళాశాల నుండి టర్మినేట్ చేయించడం జరుగు తుందన్నారు. డ్రగ్ ఫ్రీ జిల్లా గా మార్చడంలో జిల్లా పోలీసులకు సహకరించాలని విద్యార్థిని, విద్యార్థు లు సూచించారు. ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలని, మోటర్ సైకిల్ నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్స్ సీట్ బెల్ట్ ధరించాలని, మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులెవ రైన డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, వాహనాలు నడుపుతూ ఫోన్ మాట్లాడరాదని, పరిమిత వేగంలో నడపాలని సూచించారు.తల్లిదండ్రులు మీ పైన మీ భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో ఉంటారని గుర్తు చేస్తూ, వారి ఆశయాలను వమ్ముచేయకుండా జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలని సూచించారు. అనంతరం పోక్సో కేసుల గురించి వివరిస్తూ సెక్సువల్ నేరాల నుండి మైనర్లను కాపాడేందుకే ఈ పోక్సో చట్టం అమలులోనికి తీసుకురావడం జరిగిందన్నారు.18 సంవత్సరాలలోపు యువతి యువకులు మైనర్లుగా పరిగణించబడ తారన్నారు. జీవితంలో మంచి గోల్స్ పెట్టుకొ నివాటిని సాకారం చేసుకొనే దిశగా ముందుకు సాగాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి. అశోక్, జహీరాబాద్, డీఎస్పీ రఘు, జహీరాబాద్ పట్టణ వాలయాధికారి రవి, జహీరాబాద్ సబ్-డివిజన్ యస్.హెచ్.ఒ.లు, డిగ్రీ కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12** మండల కేంద్రమైన కౌడిపల్లి లో గిరిజన ఆశ్రమ పాఠశాలలో సోమవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులే ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు డి టి డి వో గా రాకేష్ హెచ్ డబ్ల్యు ఓ గా దినేష్ ఉపాధ్యాయులుగా హర్షవర్ధన్ సుశాంత్ సరస్వత్ భీమేష్ విజయ్ నాగరాజు రాము కృష్ణ సంతోష్ విధులు నిర్వహించారు బోధనలో ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల హెచ్ డబ్ల్యు ఓ ప్రణయ్ కుమార్ ఉపాధ్యాయులు దుర్గయ్య సత్య గౌడ్ గేమ్ సింగ్ నరేందర్ మంజుల వినోద రాజేశ్వరి వెన్నెల బహుమతులు అందజేశారు



# చదువుతోనే అంబేద్కర్, పూలె మహనీయుల కలలు సహకారం అవుతాయి

సీఐ బి శ్రావణకుమార్

**కంగ్టి, ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి) :** సమాజంలో ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి గౌరవంగా బ్రతికినప్పుడే మహనీయుల కలలు సహకారం అవుతాయని కంగ్టి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి, శ్రావణకుమార్ అన్నారు. సోమవారం అయన కులవివక్షవ్యతిరేక పోరాట సంఘం (కేవీపీయస్ )2024క్యాలెండరును ఆవిష్కరించారు ఈసందర్బంగా అయన మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు ఇంకా సమాజంలో వివక్ష అసమానతలు కొనసాగుతున్నాయని వీటి నిర్మూలన కొరకు ఎందరో మహనీయులుకృషిచేసారని అన్నారు. వారి త్యాగాల ఫలితంతోనే నేడు సమాజంలో కొన్ని మార్పులు జరిగాయాని అన్నారు. అంబేద్కర్, పూలె మహనీయుల బాటలో యువకులు నడవాలని అన్నారు. వారి ఆశయాలు, లక్షయాలు ప్రతిభంభించేవిదంగా వారి చిత్రపటాలు, నినాదాలతో కేవీపీస్ క్యాలెండరు తీసుక రావడం అభినందనీయం అని అన్నారు. ఆత్మగౌరవం, సమానత్వం కులానిర్మూలన లక్ష్యాలతో మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ అంటరాని తనం వివక్షకు వ్యతిరేకంగా కేవీపీయస్ పోరాడటంను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీయస్ మండల అధ్యక్షులు రాహుల్, ఎస్ఎఫ్ఐ జిల్లాఉపా ధ్యక్షులు కిందిదొడ్డి సతీష్,మండల అధ్యక్షులు పవన్, కేవీపీయస్ నాయకులు దావీద్, బాబు, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఋషి సంస్కృతి పద్మశాలిల కుల దైవం శ్రీ భక్త మార్కండేయ

- ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



మెట్‌పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 12 ( ప్రజాజ్యోతి) : ఋషి సంస్కృతి పద్మశాలిల కుల దైవం శ్రీ భక్త మార్కండేయ అని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పద్మశాలి సంఘ మండల అధ్యక్షుడు చాట్ల గణేష్ అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని వర్షకొండ, వేములకుర్తి,ఫకిర్ కోండాపూర్,కేశాపూర్,డబ్బా గ్రామాలలోని పద్మశాలీ సంఘ భవనాలలో మార్కండేయ జయంతి వేడుకలను పద్మశాలి సంఘ సభ్యులు అంగరంగవైభవంగా నిర్వహించారు.భక్త మార్కండేయ మహాఋషి చిత్రపటానికి పలువురు నాయకులు,సంఘ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనతరం మండల అధ్యక్షుడు చాట్ల గణేష్ మాట్లాడుతూ ఋషి సంస్కృతి పద్మశాలీల కుల దైవమైన శ్రీ భక్త మార్కండేయ మహా ఋషి జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం సంఘ అభ్యున్నతికి చిహ్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌవర అధ్యక్షుడు నందగిరి రాజేంద్రప్రసాద్, సంఘ పెద్దలు మామిడాల వరప్రసాద్,గుడ్ల అశోక్,శ్రీ వర్ధన్, చిలివేరి శ్రీనివాస్,అనిల్,క్యాతం రాజ్ కుమార్, బుస రమేష్, జోగ ధనంజయ, మాజీ జడ్పీటీసీ అమృత భాయ్, దాసరి గణేష్,గుడ్ల నాగరాజు, సందుపట్ల వేణుగోపాల్, గుడ్ల ప్రభాకర్, సందుపట్ల నరేష్,గుడ్ల సంతోష్,కిబ్బజి లక్ష్మీ నర్సయ్య, గుడ్ల శ్రీకాంత్ సంఘ సభ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కార మార్గం చూపాలి

- ప్రజావాణి ఫిర్యాదులు :37 - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 12 ( ప్రజాజ్యోతి) :ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ దివాకర తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, జగిత్యాల, కోరుట్ల, ఆర్డిఒలు, నర్సింహమూర్తి, రాజేశ్వర్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 10వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ప్రత్యేక తరగతుల సమయంలో స్నాక్స్ అందించాలి
- పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత పెరిగే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు
- సిబ్బంది ఒత్తిడికి గురికాకుండా విధులు నిర్వహించాలి
- సమీకృత జిల్లా కలెక్టరెట్‌లో పనిచేసే ప్రభుత్వ సిబ్బంది హెల్త్ ప్రోఫైల్ రూపకల్పనకు చర్యలు
- సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఫిబ్రవరి -12: ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

ధర్మారం మండలం బొమ్మ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన గౌరీ భూదేవి కుటుంబం సర్వే నెంబర్ 679/1 లో గల తమ భూమి లో పంటను చెడగొట్టి ఆక్రమించి ఇతర పంట వేసుకున్నారని, మాకు నష్టపరిహారం ఇప్పిస్తూ వారిపై కఠిన చర్యలుతీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఏసీపీకి రాస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగుండం 18వ వార్డుకు చెందిన ఈ.మమత తనకు సదరం సర్టిఫికెట్ 77 శాతం వైకల్యంతో ఉందని, తనకు వస్తున్న వితంతు పెన్షన్ను మార్పు చేసి దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగుండం చైతన్యపురి కాలనీకి చెందిన ఏ.శ్వేత తనకు ఔట్సోర్సింగ్ స్వీపర్ గా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రామగుండం మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలో మెరుగైన ఫలితాల సాధన దిశగా జిల్లాలో పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, ఆ సమయంలో విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన స్నాక్స్ అందిస్తున్నామని అన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి కనీసం అరగంట సమయం ముందు తప్పనిసరిగా ప్రతి రోజు విద్యార్థులు ఆడుకునే విధంగా చూడాలని, క్రీడా సామాగ్రి లేని పాఠశాల వివరాలు అందిస్తే వాటికి కనీస క్రీడా సామాగ్రి అందిస్తామని అన్నారు. పాఠశాలలను బుధవారం జిల్లా అధికారులు సందర్శించే సమయంలో వీటిని ప్రత్యేకంగా గమనించి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి జిల్లా అధికారికి కొంత మంది 10వ తరగతి విద్యార్థులను కేటాయించడం జరుగుతుందని, వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న అంశంపై వివరాలు అడిగి తెలుసుకోవాలని, ప్రతి రోజు వేకప్ కాల్స్, ప్రత్యేక తరగతుల నిర్వహణ, ఇంటి దగ్గర పిల్లలు చదివేందుకు కల్పించాల్సిన వాతావరణంపై సూచనలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమం ద్వారా పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత పెరుగుతుందని అన్నారు. మధ్యాహ్న భోజనానికి తప్పనిసరిగా బియ్యం పాఠశాల వద్దకు చేరేలా చర్యలు తీసుకున్నామని, పాఠశాల వద్ద రైస్ డెలివరీ స్వీకరించేవారు రైస్ నాణ్యత, బరువు పై తప్పనిసరిగా సర్టిఫికెట్ అందించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుత కాలంలో ఒత్తిడి వల్ల అనేక మంది మృతి చెందుతున్నారని, జిల్లా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది ఒత్తిడికి గురికాకుండా విధులు నిర్వహించాలని, మన ఆరోగ్యానికి సైతం ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరెట్ లో పనిచేసే జిల్లా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది హెల్త్ ప్రోఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. ప్రభుత్వ సిబ్బందికి అవసరమైన వసతులను కల్పించడం జరుగుతుందని, త్వరలో న్యూట్రిషన్ తో సైతం మనం తీసుకుంటున్న ఆహారంలో తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడుని సత్కరించిన దుద్దిళ్ళ శ్రీనుబాబు

మంథని, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) పెద్దపల్లి జిల్లా మంథని మండ లం మైదుపల్లి గ్రామానికి చెందిన కుంట పోశెట్టి పెద్దపల్లి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులుగా ఆదివారం నియామకం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను దుద్దిళ్ల శ్రీనుబాబు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడ్డెర కుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా కృషి చేస్తానని దుద్దిల్ల శ్రీను బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మైదుపల్లి సర్పంచ్ తమ్మిశెట్టి కవిత రమేష్, మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, గ్రామశాఖ అధ్యక్షులు కేతం రమేష్, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మాఘమాసం శుభ ముహూర్తాల తరుణం

- మహిమాన్వితం మాఘ స్నానం



మంథని, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) మాఘం శుభముహూర్తముల మాసం అందుకే అందరూ ఈ మాసం కోసం వేయికళ్లతో ఎదురు చూస్తుంటారు. వివాహం ప్రతి ఒక్కరి జీవితంలో అపురూపమైన వేడుక. అందుకే కలకాలం గుర్తుండిపోయేలా చేసుకోవాలని అందరూ భావిస్తుంటారు. పిల్లల తల్లిదండ్రులలైతే మంచి ముహూర్తంలో మూడుములు వేయించాలని భావిస్తుంటారు. అందుకోసం అవసరమైతే నెలల తరబడి వేచి చూస్తుంటారు.

**మాఘమాసం విశిష్టత**

మాఘమాసం తెలుగు సంవత్సరంలో 11వ నెల చంద్రుడు ముఖ నక్షత్రంతో కూడుకున్న మాంసం కాబట్టి ఇది మాఘమాసం అయింది. ఉత్తరాయన పుణ్యకాలంలో వచ్చే ఈ మాసం విష్ణుమూర్తికి ప్రీతికరమైనది. హిందువులకు కార్తిక మాసంలో పెట్టే దీపానికి ఎంత ప్రాముఖ్యత ఉందో మాఘమాసంలో చేసే స్నానానికి కూడా అంతే ప్రాముఖ్యత ఉంది. "మాఘం" అంటే యజ్ఞం యజ్ఞయాగాది క్రతువులకు మాఘమాసాన్ని శ్రేష్టమైనదిగా భావించి క్రతువులు నిర్వహించేవారు. కనుక ఈ మాసం మాఘమాసం అయింది.మాఘ స్నానం పవిత్ర స్నానంగా భావిస్తారు.మాఘ స్నాన మహత్యాన్ని బ్రహ్మాండ పురాణం పేర్కొంటుంది. మృకండు ముని మనస్విని‌ల మాఘస్నాన పుణ్యఫలమే వారి కుమారుడైన మార్కండేయుని అపమృత్యువు తొలగించిందని పురాణ కథనం.

**నదీ స్నానం అర్ఘ్యం:**

మాఘమాసంలో ఈ స్నానాలకు అధిష్టానదైవం సూర్య భగవానుడు. స్నానానంతరం సూర్యునికి అర్ఘ్యం సమర్పించడం ఒక ఆచారం. మాఘ మాసంలో మాఘ స్నానంలో దివ్య తీర్థాలను స్మరించి పాప వినాశనం కోరుతూ స్నానం చేయడం సంప్రదాయం. స్నానం చేసేటప్పుడు దుఃఖ దారిద్రియ నాషాయ శ్రీ విష్ణోతోషణాచ! శనయాచా ప్రాతః స్నానం కరోమ్య, మాఘ పాప వినాశనం! అని చేసిన తర్వాత సవిత్రే ప్రసవిత్రేచ! పరంధామ జలేమమ!త్వైత్వే తేజసా పరిభ్రష్టం, పాపం యాతు సస్రదా అని చదవాలి. సూర్య భగవానుని కి అర్ఘ్యం ఇవ్వాలి. స్నాన సమయంలో "ప్రయాగ"ను స్మరిస్తే ఉత్తమ బలం లభిస్తుందని విశ్వాసం. మాఘ పూర్ణిమను "మహా మాఘం" అంటారు. ఇది ఉత్కృష్టమైన పూర్ణిమ. ఈ రోజున సముద్రస్నానం మహిమాన్విత ఫలదాయకమంటారు.

## పాఠశాలలను సందర్శించిన మానటరింగ్ బృందం



వేములవాడ, ఫిబ్రవరి 12, (ప్రజాజ్యోతి): బోయినపల్లి మండలంలోని విలాసాగర్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం కొదురుపాక, కేజీబివి, బోయినిపల్లి, వెంకట్రావుపల్లే, నరసింగపూర్ తదితర ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలలను మానిటరింగ్ బృందం సందర్శించారు. ఈ బృందం ఆయా పాఠశాలలోని అంతర్గత మూల్యాంకనం సంబంధించిన రికార్డులను పరీక్ష పత్రాలను పరిశీలించారు. బృందం అనుమతితో 10వ తరగతి విద్యార్థులకు ఇంటర్నల్ 20 మార్కులు ఆన్లైన్ లో నమోదు చేయనున్నారు. ఈ బృందంలో ఫిజికల్ సైన్స్, తెలుగు ఉపాధ్యాయులు ఎం రాజిరెడ్డి, పి మోహనకృష్ణ తదితరులున్నారు.

## వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్లాలో చదువుతున్న విద్యార్థులు అధైర్య పడకుండా ప్రోత్సహించాలి

- ప్రతీ మంగళవారం స్పెషల్ ఆఫీసర్లు వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్‌లను విజిట్ చేయాలి
- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



జగిత్యాల ప్రతినిధి సోమవారం 12 (ప్రజా జ్యోతి) : వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ లలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అధైర్య పడకుండా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి అనంతరం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, స్పెషల్ ఆఫీసర్స్ లతో జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ళ నిర్వహణపై కలెక్టర్ అదనపు కలెక్టర్ దివాకరతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెల్ఫేర్ హాస్టళ్ళను, రెసిడెన్షియల్ స్కూళ్ళ వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసామని, కానీ కొంతమంది ఆఫీసర్లు మాత్రమే తమకు రిపోర్ట్ ఇస్తున్నారని, మిగతా అధికారుల నుండి ఎటువంటి రిపోర్ట్ తమకు రావడం లేదని కలెక్టర్ తెలిపారు. ప్రతీ మంగళవారం స్పెషల్ ఆఫీసర్లు వెల్ఫేర్ హాస్టళ్ళను, రెసిడెన్షియల్ స్కూళ్ళను తప్పకుండా సందర్శించాలని, విద్యార్థులకు మనమే ఒక సపోర్ట్ సిస్టమ్ లా ఉండాలని పిల్లలు ఎలా చదువుతున్నారు, హాస్టళ్ళలో ఏం జరుగుతున్నది అన్ని విషయాలను తెలుసుకొని తమకు రిపోర్ట్ పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని పరీక్షలలో ఫెయిల్ అయితే మళ్ళీ ప్రయత్నించాలని పరీక్షలే జీవితం కాదని కలెక్టర్ తెలిపారు. అలాగే వారికి వ్యక్తిగత పరిశుభ్రత మోటివేషన్ తరగతులు, విద్య పట్ల అవగాహన తరగతులు నిర్వహించాలని అన్నారు. స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జరుగుతున్న ప్రదేశాలు తనిఖీ చేయాలని పేర్కొన్నారు. చిన్న చిన్న విషయాలకు పిల్లలు చాలా సెన్సిటివ్ అయి వారి ప్రాణాలను తీసుకుంటున్నారని, అలా జరుగకుండా హాస్టల్స్ లో పిల్లలకు ఏదైనా సమస్య ఉంటె వార్డెన్లతో షేర్ చేసుకోవాలని, వారికి ఫ్రీ కౌన్సిలింగ్ ఇప్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు



కరీంనగర్, ఫిబ్రవరి 12, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని జిల్లా, మండల, బ్లాక్, పట్టణ, నగర అధ్యక్షులతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్రసత్య ప్రసన్న రెడ్డి అధ్యక్షతన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత రావు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో పార్టీ అధిష్టానం ఎవరికీ టిక్కెట్ ఇచ్చిన అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, దీనికోసం గ్రామస్థాయి నుండి మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని, ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఈ నెల చివరి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తది మహిళలందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఇక్కడ నేను ఆశించిన స్థాయిలో మహిళా కాంగ్రెస్ పని చేయడం లేదనిపిస్తుందని, కార్యవర్గ సభ్యులు ఇంకోసారి ఏదో సాకులు చెప్పి సమావేశాలకు డుమ్మా కొడితే ఊరుకునేది లేదన్నారు. జిల్లా, మండల, పట్టణ, నగర కమిటీలను త్వరతగతిన పూర్తి చేసి, పార్టీని బూతు స్థాయిలో బలోపేతం చేసి ఎన్నికలకు సిద్ధం కావాలని తెలిపారు. తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాల్లో మినిమం 15 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకునే విధంగా మహిళ కాంగ్రెస్ పనిచేయాలని, పార్టీ కోసం పనిచేసే వారికి పెద్దపీట వేస్తామన్నారు. పైరవీలు తన వద్ద నడవవని, నోట్ల రద్దు చేసి నల్లధనం బయటకు తీసుకొస్తా అని చెప్పిన నరేంద్ర మోడీ ఒక్కొక్కరి అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తా అని వేసిండా అని ప్రశ్నించారు. చివరికి పసిపిల్లలు త్రాగే పాలపై కూడా జీఎస్టీ వేయడం ఎంతవరకు సబబని, బీసీలకు జరిగిన అన్యాయం విషయంలో ఎప్పుడు మాట్లాడని, లిక్కర్ రాని కల్వకుంట్ల కవిత అసెంబ్లీ ప్రాంగణంలో జ్యోతిబా పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని మాట్లాడుతుందని, 10 సంవత్సరాల పాటు అధికారంలో బీఆర్ఎస్ ఉందని, కెసిఆర్ ను ఎందుకు అడగలేదని ప్రసహించారు. కవిత, కేటీఆర్ ఏనాడైనా ఉద్యమంలో కనబడ్డారా అని, లిక్కర్ దందాలో ఆధారాలతో సహా పట్టుబడ్డ కవితను కేంద్ర ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయలేదని నిలదీశారు. బిజెపి, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని, కాంగ్రెస్ ప్రభుత్వము మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే, బిఆర్ఎస్ పార్టీ వారికి ఎందుకు ఇంత కడుపు మంట అని, కొంతమంది ఆటో డ్రైవర్లకు డబ్బులు ఇచ్చి పార్టీపై వ్యతిరేకంగా మాట్లాడిస్తున్నారన్నారు. బిజెపి, బిఆర్ఎస్ వారు ఇన్ని రోజులు దోచుకున్న డబ్బులను రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బయటకు తీస్తారని, డబ్బులు తీసుకుని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్లమెంటు స్థాయిలో మహిళా కాంగ్రెస్ నాయకులు డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ, రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, రాష్ట్ర కోఆర్డినేటర్ పద్మ, నాయకు రాళ్లు ముద్దం లక్ష్మి, చంద్రకళ, తాటిపర్తి విజయలక్ష్మి, సరళ, నీలం పద్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ యువతకు స్కిల్ డెవలప్మెంట్‌లో ఉచిత నైపుణ్య శిక్షణ తరగతులు, ఉపాధి కల్పన

- ఎస్సీ కార్పోరేషన్ జిల్లా కార్య నిర్వహక సంచాలకులు పి రవికుమార్ రావు
- 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఫిబ్రవరి 16 లోగా దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి-12: స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా ఎస్సీ యువతీ, యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణా తరగతులు కల్పించి,శిక్షణ అనంతరం ఉపాధి కల్పించే విధంగా శిక్షణ కోర్సులు నిర్వహిస్తున్నట్లు ఎస్సి కార్పొరేషన్ జిల్లా కార్య నిర్వాహక సంచాలకులు పి.రవికుమార్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగి,18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన ఎస్సీ, యువతీ యువతులకు గోదావరిఖనిలో సి.ఆర్.ఎం. నాన్ వాయిస్, సి.ఆర్.ఎం. వాయిస్ కోర్సులకు ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేయటం జరుగుతుందని, శిక్షణ అనంతరం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల యువతీ, యువకులు ఫిబ్రవరి 16 లోగా దరఖాస్తు చేసుకోవాలని, శిక్షణ సమయంలో పూర్తి వసతి, భోజన సదుపాయం ఉచితంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రస్తుతం రెగ్యులర్‌గా చదువు కొనసాగిస్తున్న విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులు కారని తెలిపారు.ఆసక్తిగల యువతీ, యువకులు ఫిబ్రవరి 16 లోగా దరఖాస్తు చేసుకోవాలని, శిక్షణ సమయంలో పూర్తి వసతి, భోజన సదుపాయం ఉచితంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రస్తుతం రెగ్యులర్‌గా చదువు కొనసాగిస్తున్న విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులు కారని తెలిపారు. అభ్యర్థుల దరఖాస్తుతో పాటు ఇంటర్ పాస్ మెమో, ఒరిజినల్ టి.సి.,కుల, ఆదాయ ధ్రువపత్రాలు, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, పాస్ ఫోటోలు 5 తీసుకొని 16 ఫిబ్రవరి లోపు ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు, లేదా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో రూమ్ నెంబర్ 232 లో గల ఎస్సీ కార్పొరేషన్ ఆఫీస్ నందు సమర్పించాలని, మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ :9059386238, 9493003270 లలో సంప్రదించాలని పి.రవికుమార్ రావు ఆ ప్రకటనలో కోరారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రజల కోసం కాదా

* ఈ జాతీయ రహదారి ప్రజల కోసం కాదా
* ఇంత అన్యాయం.. ఈ నిర్లక్ష్యం ఎక్కడైనా ఉందా
* పక్కనే గ్రీన్ ఫీల్డ్ హైవే. ఎవరికీ ఎక్కా, దిగా ఛాన్స్ లేదట
* జిల్లా మంత్రులు, ఎంపీ ఆదేశాలు సైతం బేఖాతర్. ఎవరినీ లెక్కచేయని నేషనల్ హైవే అథారిటీ అధికారులు



**ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రం ఖమ్మం నగరంలో ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గాలను కలిపే ప్రదేశం అయిన ఖమ్మం జిల్లా కేంద్రం నుంచి పొరుగునే ఉన్న తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కు దారి చేసే ప్రధాన రహదారి అయినా.. ఇప్పటికే ఉన్న రోడ్ నుంచి కొత్తగా వేసే నేషనల్ హైవే కి కనెక్షన్ ఇవ్వరట. ఖమ్మం నగరంలోని ధంసలాపురం పక్కనుంచే వెళ్తున్న సూర్యాపేట -దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే (NH 365BG) పైనుంచి ప్రయాణించే అవకాశం ఈ ప్రాంత ప్రజలకు లేకపోవడం అత్యంత బాధాకరం. ముఖ్యంగా ఖమ్మం నగరం, చింతకాని, బోనకల్లు ముదిగొండ మండలాలకు చెందిన వేలాది ప్రజలు ఇటు హైదరాబాద్ హైవే ఎక్కాలన్నా, దిగాలన్నా.. అటు రాజమండ్రి వైపు వెళ్లే హైవే ఎక్కాలన్నా దిగాలన్నా చుట్టూ తిరిగి ఎక్కడికో వెళ్లి ఎక్కాల్సిన దుస్థితి దాపురించింది. తమకు హైదరాబాద్ వైపు రాజమండ్రి వైపు ఈ గ్రీన్ఫీల్డ్ హైవే ఎంట్రీ మరియు ఎగ్జిట్ పాయింట్లు ఇవ్వాలని ఈ ప్రాంతంలోని ప్రజలు ఎన్నిసార్లు విన్నపాలు చేసినా నేషనల్ హైవే అథారిటీ అధికారులు బేఖాతర్ చేయడం బాధాకరం. ఇదే విషయాన్ని గతంలో ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకపోవడం విచారకరం.

కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లాలోని మంత్రివర్యులకు, జిల్లా ఉన్నతాధికారులకు, నేషనల్ హైవే అథారిటీ అధికారులకు, ఇంజనీరింగ్ అధికారులకు.. ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా ఎన్ని విజ్ఞాపన పత్రాలు అందించినా ఇప్పటివరకు కనీసం స్పందన లేకపోవడం శోచనయం. రోడ్లు వేసేది ప్రజల కోసం కాదా.. ? తెలంగాణ రాష్ట్రంలోని ఒక ప్రధాన జిల్లా కేంద్ర ప్రజలకు కూడా ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు లేకుండా చేస్తారా..? ఇది నిర్లక్ష్యం కాదా .. ?

**అన్యాయం కాదా..?**

ఇప్పటికైనా జిల్లాకు చెందిన మంత్రివర్యులు, ఇంకా ఇతర ప్రజాప్రతినిధులు స్పందించి ఈ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి సూర్యాపేట- దేవరపల్లి నేషనల్ గ్రీన్ఫీల్డ్ హైవే ఎంట్రీ మరియు ఎగ్జిట్ పాయింట్లు జిల్లా కేంద్రం నుండి బోనకల్ వెళ్లే రహదారి లో ధంసలాపురం వద్ద ఇవ్వాలని ఈ ప్రాంత ప్రజలు నాయకులు పలువురు మేధావులు కోరుతున్నారు. ఈ విధంగా ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లు ఇవ్వని ఎడల సుమారుగా 20 కిలోమీటర్లు ప్రయాణించి గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కవలసి వస్తుందని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా ముఖ్యంగా ఖమ్మం నుండి విజయవాడకు వెళ్లే ప్రధాన రహదారి బోనకల్ రోడ్డు వాణిజ్యపరంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు అనేకమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఇకనైనా స్పందించి మా న్యాయమైన డిమాండ్ ను నెరవేర్చాలని ఖమ్మం నగర ప్రజలు మరియు చింతకాని ముదిగొండ బోనకల్ మండలాల ప్రజలు కోరుతున్నారు. ఖమ్మం నగరం మరియు చింతకాని బోనకల్లు ముదిగొండ మండలాల ప్రజలు.

## అన్నప్రాసన కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన : మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన కాంపాటి జయరాజు సీతమ్మ దంపతుల మనవడు చిరంజీవి శ్రిహన్ అన్నప్రాసన వేడుకకు సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు.కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు,మాజీ సొసైటీ చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వరరావు,మాజీ సర్పంచ్ తడికమల్ల నాగేంద్ర సామేలు లు,నాయకులు బుర్రి నరసింహా రావు,గొల్లమందల రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## కావ్య హాస్పిటల్స్ ఖమ్మంలో రెండవ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత మెగా హెల్త్ క్యాంపు



**ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** కావ్య హాస్పిటల్స్ రెండవ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు . సుమారుగా 150 పైన రోగులు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఉపయోగించుకున్నారు. రెండు సంవత్సరములుగా కావ్య హాస్పిటల్స్ ఖమ్మంని ఆదరించిన యావత్ ప్రజానీకానికి కావ్య హాస్పిటల్స్ ఖమ్మం మేనేజింగ్ డైరెక్టర్ డా.కావ్యచంద్ యలమూడి, చైర్మన్ రవీందర్ యలమూడి, ప్రసూన పారుపల్లి మరియు సిబ్బంధి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రెండవ వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్ కావ్య చంద్ మాట్లాడుతూ పేద రోగులకు ఉచిత వైద్యం అందించడం నాకు మా హాస్పిటల్ బృందానికి ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఆమె అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తల్లాడ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల



**తల్లాడ, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి న్యూస్):** నూతన వధూవరులను తల్లాడ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల ఆశీర్వదించారు. ఆదివారం రాత్రి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు (జివిఆర్), నాగమణి దంపతుల కుమారుడు మనోహర్, పద్మశ్రీల వివాహం ఆర్బీ గార్డెన్ లో జరిగింది. ఈ వివాహ వేడుకకు జడ్పిటిసి దిరిశాల ప్రమీల, బీఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు దంపతులు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అదేవిధంగా వైరా జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ నూతన దంపతులను దీవించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించండి

**విద్యార్థులకు స్నాక్స్ వితరణ**
**పరస పట్టాభి రామారావు. మహమ్మద్ నజీర్**



**కారేపల్లి,ఫిబ్రవరి 12, ప్రజా జ్యోతి:** పదవతరగతివిద్యార్థిని, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని పరస ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు,కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు, మహమ్మద్ నజీర్లు అన్నారు.కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా సుమారు 40 రోజులకు సరిపడా స్నాక్స్ ను పరస పట్టాభి రామారావు,పదవ తరగతి పూర్వ విద్యార్థులు (89-90) కలిసి ఇరవైవేల రూపాయల ఖరీదు గల స్నాక్స్ ను సోమవారం ఎస్సై రామారావు చేతుల మీదగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటేనే పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించగలరని అన్నారు.ఈ పరీక్షల సమయంలో విద్యార్థులకు స్నాక్స్ అందజేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారు విద్యార్థులకు చేస్తున్న సహాయ సహకారాలను ఎప్పటికీ మరువలేమని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలకు నిరంతరం సేవలందిస్తున్న పరస ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావుకి కృతజ్ఞతలు తెలుపుతూ వారి సహకారాలు ఎప్పటికీ మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నజీర్,కృష్ణ,పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం యువతికి 10వేలు ఆర్థిక సాయం



**తల్లాడ, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడకు చెందిన మైబా అనే యువతీకి ముస్లిం సేవ సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సాయం అందించారు. ఈ నగదును ముస్లిం సదర్ షేక్. మస్తాన్, మండల కో ఆప్షన్ సభ్యులు ఈసూబ్, ముస్లిం మత పెద్దలు కమల్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద యువతీ పెళ్లికి ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. అదేవిధంగా గతంలో కూడా తమ సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్ సెక్రెటరీ జానీ, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 16న బందును జయప్రదం చేయండి



* కార్మిక హక్కుల సాధనకై, రవాణారంగ పరిరక్షణకై ఐక్యంగా పోరాడుదాం
* 2024 ఫిబ్రవరి 16న ఖమ్మం జిల్లా బందుకు సి ఐ టి యు పిలుపు

**ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** సిఐటియు ఖమ్మం జిల్లా కార్యాలయంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి జిల్లా ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ జెఎసి సమావేశం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు విప్లవ్ కుమార్ ,బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు పాల్వంచ కృష్ణ, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పేరబోయిన మోహన్ రావు, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, టిఎన్టిసి జిల్లా నాయకులు గారు రవీందర్, టిఎంటిడి యు ,చెరుకుపల్లి రాములు ఇలా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 16 జరిగే బంధం చేయాలన్నారు. ఆటో, కారు, ట్రాక్టర్, ట్రాలీ, లారీ, గూడ్స్, మోటార్ వర్కర్స్ యూనియన్, ఖమ్మం జిల్లా కమిటి. ప్రియమైన సోదరులారా, ఆటో, కారు, ట్రాక్టర్, ట్రాలీ, మోటార్, లారీ, గూడ్స్, రిక్షా, డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డీజిల్ ధరలు, నిత్యావసర వస్తువులు, బీమా ప్రీమియం మొదలైన ఖర్చులు బాగా పెరిగాయి కానీ ఆదాయం మాత్రం పెరగలేదు. వీటన్నింటికీ ముగింపు పలకాలంటే మనం ఐక్యంగా పోరాడాలి. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు మరియు అనేక స్వతంత్ర అఖిల భారత ఫెడరేషన్లు 2024 ఫిబ్రవరి 16న ఈ గ్రామీణ, పట్టణ సడక్ బంద్ రవాణారంగంలో ఆటో, ట్రాలీ, క్యాబ్, డిసిఎం, లారీ, స్కూల్ బస్, అంబులెన్స్, ట్రాక్టర్, మినీ డిసిఎం, హైయర్ బస్, జెసిబి, ట్రక్కు,గూడ్స్, స్పేర్ పార్ట్స్ యాజమాన్యం, మెకానిక్స్, ఆపరేటర్స్ తదితరులంతా పాల్గొని మన బలాన్ని ప్రదర్శిద్దాం! రవాణారంగంలో ఉన్న చాలా మంది బాగా చదువుకున్న యువతే ఉన్నారు. ఉపాధి లభించకపోవడంతో కొంత డబ్బు అప్పుగా తీసుకుని ఆటో రిక్షాలు, కార్లు కొనుగోలు చేసి, మిగిలిన మొత్తాన్ని ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల నుంచి రుణం తీసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వాలు ఎలాంటి సహాయం చేయకపోయినా ఆటో ఛార్జీలు మాత్రం నిర్ణయిస్తున్నారు. పెరుగుతున్న డీజిల్ ధరలు మరియు ఇతర ఖర్చులకు అనుగుణంగా ఈ ఛార్జీలను సవరించడం లేదు. ఈ పరిస్థితిలో మీటర్ చార్జీలతో నడపలేని పరిస్థితి నెలకొంది. దీంతో వినియోగదారులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.వేధింపులు సర్వీసు ఆటో రిక్షా, డ్రైవర్లు అదనపు ప్రయాణీకులను తీసుకువెళ్లవలసి వస్తుంది. ఇది నేరంగా పరిగణించి భారీ జరిమానాలతో చలాన్లు వేస్తున్నారు. సరిపడా పార్కింగ్ స్థలాలు కల్పించాల్సిన బాధ్యత మున్సిపల్ పాలకవర్గంపై ఉంది. కానీ అలా చేయడంలో ఘోరంగా విఫలమయ్యారు. మున్సిపల్ పాలకవర్గాల తప్పిదానికి వాహనాలను డ్రైవర్లు అనధికార స్థలంలో ఆపారనే సాకుతో చలాన్లు విధిస్తున్నారు. ఎలాంటి కారణం చూపకుండా డ్రైవర్లపై అసభ్యంగా ప్రవర్తించి అవమానిస్తున్నారు.

**సామాజిక భద్రత :** ఆటో, కారు, ట్రాక్టర్, ట్రాలీ, మోటార్, లారీ, గూరిక్షా ప్రజా రవాణాగా పరిగణించబడుతుంది, భవన నిర్మాణ కార్మికులకు ఉన్న సామాజిక భద్రత కూడా రవాణారంగ కార్మికులకు లేదు. ఆటో యూనియన్ (జె.ఎ.సి) ద్వారా సుదీర్ఘమైన మరియు నిరంతర పోరాటం తర్వాత, సమస్యలను అధ్యయనం చేయడానికి మరియు సూచనలు చేయడానికి ప్రభుత్వం వి.వి. గిరి నేషనల్ లేబర్ ఇన్స్టిట్యూట్కి బాధ్యతను అప్పగించింది. వి.వి.గిరి సంస్థ కొన్ని సిఫార్సులతో తన నివేదికను 2009లో సమర్పించింది. అయితే దాదాపు 23 ఏళ్ల సుదీర్ఘ కాలం గడిచినా ప్రభుత్వాలు దానిని అమలు చేయడం లేదు. పరిష్కారం ఏమిటి? మనం విడిపోయి మౌనంగా ఉన్నంత కాలం మనలను ఆదుకోవడానికి ఎవ్వరూ రారు. డ్రైవర్లు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి కార్పొరేట్లకు సేవ చేస్తున్నాం. ఈ దారుణాన్ని మనం సహించకూడదు. ఎన్నికైన ప్రభుత్వాలను ప్రశ్నించడం మన హక్కు రైతుల ఐక్య పోరాట విజయం మన ముందుంది. 2024 ఫిబ్రవరి 16 బందును విజయవంతం చేయడం ద్వారా, మన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేలా చేయాలి లేదా భవిష్యత్తులో మరింత ఉధృతమైన పోరాటాలను ఎదుర్కోవలసి వస్తుందనే హెచ్చరికను ప్రభుత్వానికి పంపాలి.

**సిఐటియు వారి డిమాండ్స్ :**

1. డ్రైవర్లకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. 2. ఆటో, క్యాబ్, కారు, ట్రాక్టర్, ట్రాలీ, లారీ, గూడ్స్ డ్రైవర్లు, కార్మికులను ఆర్థికంగా ఆదుకోవాలి. 3. భారతీయ న్యాయ సంహిత 2023 చట్టంలోని సెక్షన్ 106(1) (2) రద్దు చేయాలి. 4. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి.5. ప్రస్తుతం ఆటో ఫైనాన్స్ కిస్తీలు 3 నెలలు సమయం కల్పించాలి. 6. ఆటో, కారు, ట్రాక్టర్, ట్రాలీ, లారీ, గూడ్స్ మోటార్ రంగ కార్మికులకు ఇండ్ల స్థలాలు, గృహ నిర్మాణం కోసం ప్రభుత్వ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. 7. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆటో, కారు, ట్రాక్టర్, ట్రాలీ, లారీ, గూడ్స్, మోటార్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.ఆటో, కారు, ట్రాక్టర్, ట్రాలీ, గూడ్స్, మోటార్ రంగ వర్కర్స్ యూనియన్ (JAC), ఖమ్మం జిల్లా కమిటీలు.ఈ సమావేశంలో ఆటో, ట్రాన్స్పోర్ట్ జిల్లా నాయకులు అక్బర్, శ్రీను ఉమా,మహేష్ ప్రసాద్ షఫీ, సెల్వ రాజు మరియు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మనో వేదనతో హోమ్ గార్డ్ ఆత్మ హత్య



**కారేపల్లి, ఫిబ్రవరి 12, ప్రజాజ్యోతి:** సింగరేణి మండలం కొత్త తండా పంచాయతీ పరిధిలో గల డోలమైట్ మైన్ టౌన్షిప్ యందు హోంగార్డుగా పనిచేస్తున్న తిరునగరి నాగేశ్వర సూర్య(56 )తను నివసిస్తున్న ఇంటిలో ఫ్యానుకు ఉరేసుకొని ఆదివారం రా త్రి సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు. దీనికి సంబం ధించిన వివరాలు ఉన్నాయి స్థానికుల కథనం ప్రకారం మా దారం డోలమైట్ టౌన్షిప్ యందు 11 సంవత్సరాలుగా హోంగా ర్డు గా పనిచేస్తున్నాడు. భార్య నాగమణి కుమారుడు కలరు సూర్య భార్య నాగమణి కూసుమంచి లో గల కస్తూరిబా విద్యా లయంలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది, ఇటీవల తన కుమారుడు మహదేవ్ గత సంవత్సరం మృతి చెందటంతో సూర్య తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఇటీవలే తన కుమా రుడి ప్రథమ వర్ధంతి కూడా ఇంటి వద్ద నిర్వహించారు. కాగా ఆదివారం రాత్రి తీవ్ర మనోవేదనకు గురైన సూర్య తాను నివసి స్తున్న క్వార్టర్ నందు ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మ హత్యకు పాల్ప డ్డాడు. తన భర్త ఎన్ని సార్లు ఫోన్ చేసిన ఫోను లిఫ్ట్ చేయక పోవడంతో టౌన్షిప్ లో గల ఒకరికి ఫోన్ చేసి ఇంటి వద్దకు పో యి చూడమని తెలిపారు. ఆ వ్యక్తి సోమవారం ఉదయం ఇంటి తలుపులు కొట్టిన తెరవకపోవడంతో అనుమానం వచ్చి కిటికీ గ్లాసు పగలగొట్టి పరిశీలించగా ఫ్యానుకు సూర్య వేలాడి ఉన్నా డు దీనికి సంబంధించి కారేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఐ తిరుపతి రెడ్డి, కారేపల్లి ఎస్సై పి రామారావులు సంఘటన స్థలానికి వచ్చి కేసు విచారణ నిర్వహించారు. శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఇల్లందకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వి.వి. రెడ్డి విజయలక్ష్మి దంపతులకు ఘన సన్మానం

* స్వర సౌరభ బిరుదును ప్రధానం



**ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** ఖమ్మం నగరంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి నిర్వహించిన సినీ సంగీత విభావరి కార్యక్రమంలో మెగా అవార్డ్స్ స్ఫూర్తి శిఖర అవార్డు గ్రహీత స్వరసుధ మ్యూజిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి.వి. రెడ్డి - విజయలక్ష్మి దంపతులను స్వర సుధ గౌరవ అధ్యక్షులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్, అధ్యక్షులు శ్రీ కొమ్రరాజు మాధవరావు , ముఖ్య సలహాదారులు, స్వర సుధ సుజనహిత, ప్రముఖ లాయర్ శ్రీమతి డా వనం కృష్ణవేణి, స్వర సుధ ట్రెజరర్ పి.జే వినయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఊటుకూరు శ్రీనివాసరావు, పోతుగంటి వెంకటేశ్వర్లు, సత్యసాయి సేవా ట్రస్ట్ శ్రీ నంద్యాల రవి , మొగిలి ఎంటర్టైన్మెంట్స్ శ్రీ మొగిలి గుణకర్, స్వర మధురిమ అధ్యక్షులు ఇసనపల్లి నగేష్, సెక్రెటరీ శ్రీమతి మాలతీ నాయుడు పాల్గొని ఘనంగా శాలవలతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. స్వర సౌరభ బిరుదును ప్రధానం చేశారు. ఇలాంటి బిరుదులు, అవార్డులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు . ఈ సంగీత విభావరి కార్యక్రమంలో వీవీ రెడ్డి , మాధవరావు , ఊటుకూరు శ్రీనివాసరావు , శ్రీమతి భారతి (గుంటూరు) , శ్రీమతి రేవతి హైదరాబాద్ , శ్రీమతి ప్రియాంక లు ఆలపించిన గీతాలు శ్రోతల్ని మంత్ర ముగ్ధుల్ని చేశాయి .

## మూవీ,టీవీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన బోనకల్ వాసి శ్రీనివాస్ రాథోడ్

* ప్రత్యర్థికి డిపాజిట్లు గల్లంతు
* వైస్ ప్రెసిడెంట్ గా విజయం సాధించిన శ్రీనివాస్ రాథోడ్ కు పలువురు అభినందనలు




**బోనకల్,ఫిబ్రవరి 12, ప్రజాజ్యోతి:** తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఎన్నికల్లో పృధ్వీ రాజ్ ప్యానల్ లో వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన బోనకల్ వాసి శ్రీనివాస్ రాథోడ్ ప్రత్యర్థిపై 244 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ప్రత్యర్థికి డిపాజిట్లు కూడా రాకపోవడంతో రాథోడ్ను పలువురు సినీ ప్రముఖులు అభినందించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ... తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ 2012లో స్థాపించబడిందని అప్పటినుండి యూనియన్ కు తనకు చేతనేనంత సేవ చేసుకుంటున్నారని గతంలో ఈసీ మెంబర్గా మరియు వైస్ ప్రెసిడెంట్గా యూనియన్ కు సేవలందించాలని, సేవలను గుర్తించిన యూనియన్ సభ్యులు ఇంత భారీ మెజార్టీ ఇవ్వడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. 1200 మంది సభ్యులు ఉన్న యూనియన్ లో 757 ఓట్లు ఉన్నాయని అందులో ఈ ఎన్నికల్లో 513 ఓట్లు పోలైనయని పోలైన వాటిలో 343 ఓట్లు సాధించి ఘన విజయం సాధించడం జరిగిందని రాథోడ్ తెలిపారు. యూనియన్ ప్రెసిడెంట్ గా ఎ.రాజశేఖర్ (శుభోదయం సుబ్బారావు) గెలుపొందారని అన్నారు. ఈ సందర్భంగా పృధ్వీరాజ్ మాట్లాడుతూ.... 21 సభ్యులు పోటీ చేయగా 20 మంది గెలుపొందారని ప్రత్యర్థి ప్యానల్ ఎన్ని కుట్రలు పన్ని అవినీతి ఆరోపణలు చేసిన యూనియన్ సభ్యులు మాత్రం మా ప్యానల్ కు బ్రహ్మరథం పట్టారని యూనియన్ అభివృద్ధి కొరకు రాబోయే రోజుల్లో ప్రణాళిక చేస్తామని అన్నారు. యూనియన్ కు రాథోడ్ చేసిన సేవల వల్లే భారీ మెజార్టీ లభించిందని పృథ్వీరాజ్ తెలిపారు. శ్రీనివాస్ రాథోడ్ గెలుపును కోరుతూ బోనకల్ గ్రామం నుండి మాజీ జడ్పిటిసి బానోతు కొండ, మాజీ ఎంపీపీ చిట్టి మోదు నాగేశ్వరరావు, కలవల లక్ష్మీనారాయణ, రంగా జనార్ధన్, మన్నెపూడి మదన్, బోనకల్ ఎస్సీ కాలనీ వాసులు పవన్, ఈశ్వర్, శ్రీను, బాబు తదితరులు హైదరాబాద్ సారథి స్టూడియోకెళ్ళి శ్రీనివాస రాథోడ్ గెలుపొందే వరకు ఉండి అభినందించారు.

## గ్రామాల్లో ఆర్టీసీ బస్సు లేక ప్రయాణికుల అవస్థలు

**ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన మాజీ ఎంపీపీ కొమ్ము శ్రీనివాసరావు**



**బోనకల్,ఫిబ్రవరి 12,ప్రజాజ్యోతి:** కొనిజర్ల, చింతకాని బోనకల్లు మండలాల్లో పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీస్ లేక విద్యార్థులు, వికలాంగులు ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అవసరాలను సోమవారం మధిరలో రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతం కు మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి ఎంపీపీ కొమ్ము శ్రీనివాసరావు తో పాటు గ్రామస్తులు ఖమ్మం వయా కొనిజర్ల మీదుగా బోనకల్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కలెక్టర్ గౌతమ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొమ్ము శ్రీనివాసరావు మాట్లాడుతూఆటోలు కూడా సరైన సమయంలో లేకపోవడంతో సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని,గతంలో ఖమ్మం డిపో నుంచి కొనిజర్ల మీదుగా బసవపురం, గోపవరం రెడ్డిగూడెం పెద్దమునగాల చిన్న మునగాల, నాగిలిగొండ,పొద్దుటూరు,తూటికుంట్ల లక్ష్మీపురం,గోవిందాపురం ఎల్,గార్లపాడు,రావినూతల బోనకల్లు,గ్రామాల మీదుగా గత నాలుగు సంవత్సరాల క్రితం వరకు ఎంతో మంది ప్రయాణికులు బస్సు రాకపోకలు సాగించేవారు. కరోనా సమయంలో ఈ రూట్లో నడిచే ఆర్టీసి బస్సులను రద్దు చేయడంతో అప్పటి నుండి ఇప్పటి వరకు వివిధ గ్రామాల నుండి నిత్యం కళాశాలకు వెళ్లే విద్యార్థులు, పట్టణాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ఈ రూట్లో దాదాపు 20 గ్రామాల నుండి విద్యార్థులు, ప్రయాణికులు ప్రయాణాలు చేస్తుంటారు. ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ఆటోలపై ప్రయాణాలు చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులలో అయితే సురక్షిత ప్రయాణంతో పాటు ఛార్జీల భారం లేకుండా సరైన సమయానికి పట్టణాలకు చేరే వాళ్ళమని,బస్సు సర్వీసులు లేకపోవడంతో ఆటోలపై ఎక్కువ గా ప్రయాణాలుచేస్తున్నారని, మరోవైపు సమయానికి చేరలేకపోతున్నామని, విద్యార్థులు ప్రయాణికులు వాపోతున్నారు . ఇట్టి ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా జిల్లా కలెక్టర్ గౌతమ్ వెంటనే స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి వివిధ గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులతో కలెక్టర్ స్పందించిన తీరు పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, సహకార సంఘం అధ్యక్షులు మాది నేను వీరభద్రం,సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి వేడునూతల లక్ష్మణరావు కోట కాటయ్య పొన్నం రాంబాబు కళ్యాణపు శ్రీనివాసరావు కళ్యాణపు బుచ్చయ్య మంద సత్యానందం,తమ్మరపు లక్ష్మణ్, షేక్ మదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామక పరీక్షల వయోపరిమితి పెంపు

మొదటిపేజీ తరువాయి..

46 ఏళ్ల వరకు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే విధంగా వయో పరిమితి సడలింపుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా.. వయోపరిమితిని 46 ఏళ్లకు పెంచి త్వరలోనే టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 నిర్వహిస్తామని శాసనసభలో ప్రకటించారు. కొన్ని నిబంధనల కారణంగా టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన ఆలస్యమైందని.. త్వరలోనే గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలో తాజాగా వయో పరిమితి 46 ఏళ్లకు పెంచాలని తీసుకున్న నిర్ణయంతో జీవో



విడుదల చేశారు. టీఎస్‌పీఎస్సీ గ్రూపు-1 పోస్టుల భర్తీ కోసం మళ్లీ నోటిఫికేషన్ జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను టీఎస్‌పీఎస్సీ ఇప్పటికే పూర్తి చేయగా.. సుప్రీంకోర్టులో కేసు కొంత వరకు అడ్డంకిగా మారింది. దీంతో తాజాగా ఆ కేసును ప్రభుత్వం ఉపసంహరించుకునేందుకు సిద్ధమవ్వడంతో.. గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలకు లైన్ క్లియరైంది. పేపర్ లీకేజీతో మొదటి సారి గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దవ్వగా.. రెండోసారి నిర్వహించిన ప్రిలిమినరీకి అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోకపోవడంతో అక్రమాలకు అవకాశం ఉండటంతో పాటు ఓఎంఆర్ షీట్ల సంఖ్యలోనూ తేడాలున్నాయని అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు ఆ పరీక్షను రద్దుచేయగా.. గత ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్‌కు వెళ్లింది. తాజాగా ప్రభుత్వం ఈ కేసును ఉపసంహరించుకోవాలని నిర్ణయించుకుంది. అప్పట్లో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం 503 పోస్టులతో.. మరో 60 పోస్టులను కలిపి మొత్తం 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇవ్వడంలో ఆ అప్పీల్ అడ్డంకిగా మారింది. దీంతో ఈ నెల 19న ఇదే అంశంపై సుప్రీంకోర్టులో అప్పీల్‌పై విచారణ జరగనుంది. కొత్త సర్కారు ఇప్పటికే ఆ అప్పీల్‌ను విత్‌డ్రా చేసుకుంటామని పేర్కొంటూ పిటిషన్ వేసింది. ఈనెల 19న పిటిషన్ విత్‌డ్రాకు కోర్టు అంగీకరిస్తే.. ఆ వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు. సిగరెట్ పొగ కంటే హుక్కా మరింత హానికరమని చెప్పారు. యువతకు హుక్కా వ్యసనమయ్యే అవకాశం ఉందన్నారు. హుక్కా అనేది సిగరెట్లతో పోల్చితే వెయ్యి రెట్లు హానికరం. ఒక సిగరెట్‌తో పోల్చితే, ఒక హుక్కా సెషన్‌లో దాదాపు 125 రెట్లు పొగ, 25 రెట్లు తారు , 2.5 రెట్లు నికోటిన్, 10 రెట్లు కార్బన్ మోనాక్సైడ్ విడుదలవుతుంది. ఒక్కసారి హుక్కాకు అలవాటు అయితే.. యువత దానికి బానిసలవుతారు. ఈ పోకడ ఇటీవల కాలంలో బాగా పెరిగింది. ఈ క్రమంలోనే తెలంగాణలోని యువత, ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ సర్కార్ హుక్కాను.. హుక్కా సెంటర్లను శాశ్వతంగా బ్యాన్ చేస్తూ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసింది. హుక్కా నిషేధం బిల్లుపై సభలో ఎలాంటి చర్చ లేకుండానే అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఈ బిల్లు రాకతో.. ఇక నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హుక్కా సెంటర్లు క్లోజ్ అవ్వనున్నాయి. హుక్కా నిషేధం వెంటనే అమల్లోకి వస్తుంది. హుక్కాకు సంబంధించిన ఉత్పత్తులను కూడా అమ్మటం, కొనటం నేరంగా పరిగణించబడుతుంది. నాలుగోరోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాక కీలక బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తెలంగాణలో హుక్కా కేంద్రాలను నిషేధించే సవరణ బిల్లును సీఎం రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లు ప్రవేశ పెట్టగా సభ ఆమోదం తెలిపింది. బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు సభకు మంత్రి శ్రీధర్ బాబు దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ హుక్కా సెంటర్లపై నిషేదం అవసరమని అన్నారు. యువత ధూమపానానికి



వ్యసనమయ్యే అవకాశం ఉందన్నారు. పొగకంటే హుక్కా మరింత హానికరమని చెప్పారు. అంతకుముందు దివగంత సభ్యులుకు శాసనసభలో సంతాపం తెలిపారు. ఫిబ్రవరి 4న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలోనే హుక్కా నిషేధంపై నిర్ణయం తీసుకున్నా అధికారికంగా ప్రకటించలేదు. హుక్కా అనేది సిగరెట్లతో పోల్చితే వెయ్యి రెట్లు హానికరం.. ఒక్కసారి హుక్కాకు అలవాటు అయితే.. యువత బానిసలుగా మారిపోతారు. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రంలోని యువత, ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం. హుక్కాను.. హుక్కా సెంటర్లను శాశ్వతంగా నిషేధం విధిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టింది. హుక్కా నిషేధంపై బిల్లును సభలో ఎలాంటి చర్చ లేకుండానే అన్ని పార్టీలు ఒకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. ఈ బిల్లు రాకతో.. ఇక నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హుక్కా సెంటర్లు మూతపడనున్నాయి. హుక్కా నిషేధం అమల్లోకి వస్తుంది. హుక్కాకు సంబంధించిన ఎలాంటి ఉత్పత్తులను అమ్మటం, కొనటం నేరం. సిగరెట్, పొగాకు సంబంధిత ఉత్పత్తులు, వినియోగానికి సంబంధించి యాడ్స్.. అంటే ప్రకటనలను కూడా తెలంగాణ రాష్ట్రంలో నిషేధిస్తూ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లును ప్రవేశపెట్టగా ఎలాంటి చర్చ లేకుండా సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించినందుకు తోటి సభ్యులకు మంత్రి శ్రీధర్ బాబు దన్యవాదాలు తెలిపారు. యువత ధూమపానానికి దూరంగా ఉండాలని ఇందుకు దూమపానం, పొగాకు సంబంధించి ఎలాంటి యాడ్స్ ను ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు నాలుగో రోజు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో సోమవారం హుక్కా సెంటర్లపై నిషేదం విధిస్తూ బిల్లును ఆమోదించారు. పొగ కంటే హుక్కా మరింత హానికరమని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

## తెలంగాణలో 12 వ విడత మిషన్ రిక్రూట్‌మెంట్ - రోజ్‌గార్ మేళా

### కొత్తగా రిక్రూట్ అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన భగవంత్ ఖూబా

### కొత్త పునరుత్పాదక ఇంధనం, రసాయనాలు, ఎరువులు

### కేంద్ర సమాచార, ప్రసారాలు, మత్స్య శాఖ సహాయ మంత్రి డా.ఎల్ మురుగన్

హైదరాబాద్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)
రోజ్‌గార్ మేళా పథకం కింద కొత్తగా చేరిన ఒక లక్షకు పైగా రిక్రూట్‌లకు నియామక పత్రా లను సోమవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అందజేశారు. ఈ



కార్యక్రమంలో భాగంగా 12వ విడత రోజ్‌గార్ మేళాను తెలంగాణలో నిర్వ హించారు. కేంద్ర సమాచార, ప్రసారాలు, మత్స్య, పశుసంవ ర్ధక, పాడి పరిశ్రమ శాఖల సహా య మంత్రి డాక్టర్. ఎల్. మురు గన్ ముఖ్యఅతిథిగా హాజరై, జాతీయ పారిశ్రామిక భద్రతా అకాడమీ (ఎన్ఐఎస్ఏ) హైద రాబాద్‌లో కొత్తగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రా లను అందజేశారు. ఈ కార్యక్ర మంలో డా.మురుగన్ ప్రసంగి స్తూ రాబోయే 25 సంవత్సరా లు భారతదేశానికి చాలా కీలక మని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చురుకైన నాయ కత్వంలో, దేశం చారిత్రాత్మక వేగంతో అభివృద్ధి చెందు తోం దని, ఆయన దార్శనికతతో 2047 నాటికి భారతదేశం అభి వృద్ధి చెందిన దేశంగా మారు తుందని ఆయన అన్నారు.
కొత్తగా చేరినవారు తమకు తాముగా తీర్చిదిద్దడంపై దృష్టి సారించే విధంగా ఆన్‌లైన్ మా డ్యూల్ అయిన కర్మయోగి ప్రారంభ ద్వారా శిక్షణ పొందే అవకాశాన్ని కూడా పొందుతా రని ఆయన పేర్కొన్నారు.

హైదరాబాద్‌లోని చాంద్రాయణ గుట్టలోని సెంట్రల్ రిజర్వ్ పోలీ స్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) గ్రూప్ సెంటర్‌లో జరిగిన మరో కార్య క్రమంలో కేంద్ర నూతన, పున రుత్పాదక ఇంధనం, రసాయ నాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి భగ వంత్ ఖూబా, ము ఖ్య అతిథిగా పాల్గొని



తెలంగా ణ రాష్ట్రంలో కొత్తగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రా లను అందజేశారు. అభ్యర్థుల ను ఉద్దేశించి ఆయన మాట్లా డుతూ, రిక్రూట్‌మెంట్ చాలా సజావుగా, నిష్పక్షపాతంగా జరి గిందని అన్నారు. కొత్తగా రిక్రూ ట్ అయిన అభ్యర్థులు తమ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉద్యో గ బాధ్యతలను స్వీకరించి దే శానికి సేవ చేయాలని ఆయన కోరారు. పరోక్ష పన్నులు, కస్ట మ్స్ కేంద్ర బోర్డు (సిబిఐసి), ఆదాయపు పన్ను (ఐటీ), రైల్వే లు, ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపిఎఫ్ ఓ), వంటి వివిధ కేంద్ర ప్రభు త్వ విభాగాలతో సహా సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్,(సీపీడబ్ల్యూడి), భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బిఐ), పోస్టల్ డిపా ర్ట్‌మెంట్, ముగ్గురు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్పిఎఫ్), సెంట్రల్ ఇండ స్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐ ఎస్ఎఫ్), ఐఐటీ హైదరాబాద్, ఎయిమ్స్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (యుఓహెచ్) మొ దలైన విభాగాల్లో ఉద్యోగాలు పొందిన దాదాపు 405 మంది అభ్యర్థులు రోజ్‌గార్ మేళాలో అపాయింట్‌మెంట్ లెటర్‌లను అందుకున్నారు.

## షరతులు అంగీకరిస్తేనే ప్రాజెక్టుల అప్పగింత



మొదటిపేజీ తరువాయి..

అభ్యంతరం చెప్పలేదని ఆక్షేపించింది. తెలంగాణకు చారిత్రక అన్యాయం, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో షరతులకు అంగీకరించకపోతే ఉమ్మడి ప్రాజెక్టులను అప్పగించబోమని స్పష్టం చేసింది. తెలంగాణ, ఏపీ మధ్య కృష్ణా జలాల పంపిణీ.. పరీవాహక ప్రాంతం, కరవు ప్రాంతం, బేసిన్‌లోని జనాభా, సాగు ప్రాంతాలను పరిగణలోకి తీసుకొని జరగాలని తెలిపింది. కృష్ణా జలాల వివాదాల మొదటి ట్రైబ్యునల్ ప్రకారం బేసిన్‌లోని అవసరాలకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొంది. 1962లో శ్రీశైలం ప్రాజెక్టును జలవిద్యుత్ కేంద్రంగా మంజూరు చేసిన ప్రణాళికా సంఘం.. నాగార్జునసాగర్‌కు 264 టీఎంసీలు విడుదల చేయాలని చెప్పినట్లు గుర్తు చేసింది. దీంతోపాటు శ్రీశైలంలో కనీస నీటి వినియోగ మట్టం 830 అడుగులుగా ఉండాలని తెలిపింది. శ్రీశైలం జలాశయం నుంచి బేసిన్ వెలుపలకు కేవలం 34 టీఎంసీలు మాత్రమే తరలించాలని, తాగునీటి అవసరాలను కేవలం 20 శాతంగానే పరిగణలోకి తీసుకోవాలని పేర్కొంది. బచావత్ ట్రైబ్యునల్ ప్రకారం రాష్ట్రాలకు క్యారీ ఓవర్ అవకాశం ఉండాలని.. కృష్ణా జలాలు తరలించేలా బేసిన్ వెలుపల అనుమతుల్లేని ప్రాజెక్టులు, విస్తరణ, పనులు చేపట్టకుండా చూడాలని తీర్మానంలో ప్రభుత్వం తెలిపింది. కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించబోమంటూ సోమవారం తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్న వేళ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ఆసక్తికరంగా స్పందించారు. బీఆర్ఎస్ తలపెట్టిన 'ఛలో నల్గొండ ఎఫెక్ట్!' కారణంగా అధికార పార్టీ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతోందని వ్యాఖ్యానించారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సాధించిన తొలి విజయం ఇదని ఆయన అభివర్ణించారు. కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించడానికి నిరసనగా రేపు (మంగళవారం) నల్గొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన 'ఛలో నల్గొండ' ఒత్తిడి కారణంగానే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్ట బోతోందన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నేడు తీర్మానాన్ని ప్రవేశపెట్టనుందని కేటీఆర్ ప్రస్తావించారు. ఈ ట్వీట్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఫొటోని కేటీఆర్ జోడించారు. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించ బోమంటూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. చేసిన తప్పును సరిదిద్దుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందంటూ లేనిపోని ఆరోపణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. అసెంబ్లీలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ నీటి హక్కులను వదులుకునే మనిషి కాదన్న సంగతి ప్రజలందరికీ తెలున్నారు. జలాల సాధన కోసమే తెలంగాణ ఉద్యమం చేశామని, కాబట్టి నీటి హక్కుల విషయంలో కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ రాజీ పడబోదని తేల్చి చెప్పారు. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడానికి జరిగిన సమావేశాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రాజెక్టులను ధారాదత్తం చేసి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద తప్పు చేసిందని, దాన్ని కప్పిపుచ్చుకోవడానికి తమపై లేనిపోని ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పచెప్పే నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటూ శాసన సభ, మండలిలో తీర్మానం తీసుకరావాలని, తమ పాపాలను ప్రక్షాళన చేసుకోవాలని చెప్పారు. తెలంగాణ హక్కుల విషయంలో బీఆర్ఎస్ సంపూర్ణ మద్దత్తు ఉంటుందని స్పష్టం చేశారు.

## బుల్డోజర్‌తో కూల్చడం ఫ్యాషన్‌గా మారింది

మొదటిపేజీ తరువాయి..

చెందిన రాహుల్ లంగ్రి అనే వ్యక్తి ఓ ఆస్తి వివాదంలో ఒక వ్యక్తిని బెదిరించి అతడిపై దాడి చేశాడు. దీంతో ఆ బాధితుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో రాహుల్‌ను అరెస్టు చేసి జైలుకు పంపారు. అనంతరం పోలీసులు, మున్సిపల్ అధికారులు కలిసి రాహుల్‌కు చెందిన రెండంతస్తుల భవనాన్ని కూలగొట్టారు. ఈ చర్యలపై రాహుల్ భార్య రాధ కోర్టును ఆశ్రయించింది. ఈ భవనంపై చర్య తీసుకొనే సమయంలో ప్రస్తుత యజమానులకు కాకుండా గత యజమానులకే నోటీసులిచ్చారని ఆమె ఆరోపించారు. తమ గృహం అక్రమ నిర్మాణం కాదని ఆమె వాదించారు. ఆ ఇల్లు హౌసింగ్ బోర్డులో నమోదైందని.. బ్యాంకు లోన్ కూడా పొందామన్నారు. ఈ కేసుపై విచారణ అనంతరం జస్టిస్ వివేక్ రుషియా తీర్పు వెలువరించారు. ఇంటిని కూల్చివేయడాన్ని తీవ్రంగా పరిగణించారు. రూల్స్‌కు విరుద్ధంగా ఇళ్లను కూల్చడం, అనంతరం వాటిని పేపర్‌లో పబ్లిష్ చేయించుకోవడం ఫ్యాషన్‌గా మారిందని జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఇంటిని కూల్చే బదులు రెగ్యులరైజ్ చేయించుకోవాలని సూచిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సహజ న్యాయ సూత్రాన్ని పాటించకుండానే కూల్చివేతలకు పాల్పడ్డారని ఉజ్జయిని అధికారులపై జస్టిస్ వివేక్ రుషియా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాధకు రూ.లక్ష, ఆమె అత్త విమలా గుర్జర్‌కు మరో రూ.లక్ష పరిహారం కింద ఇవ్వాలని జడ్జి ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉంటే న్యాయమూర్తి తీర్పుపై బాధిత మహిళలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తీర్పుపై అప్పీలు చేస్తామని చెప్పారు.

## బిఆర్ఎస్‌తో పొత్తు ఉండదు

మొదటిపేజీ తరువాయి..

ప్రచారం జోరుగా సాగుతున్న వేళ ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ సింగిల్‌గానే పోటీ చేస్తుందని.. బీజేపీతో పొత్తు ఉంటుందని బీఆర్ఎస్ నేతలు సిగ్గు లేకుండా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే మూర్ఖకత్వపు పార్టీ తమది కాదన్నారు. ఒంటరిగా పోటీ చేస్తామని చెప్పుకునే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. తెలంగాణలో ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికలు రాగానే ప్రజలను మభ్యపెడుతున్నారని, ఎన్నికల్లో బీఆర్ఎస్‌ది మూడో స్థానమేనని, మూడో స్థానానికి వెళ్లే పార్టీతో పది స్థానాలు గెలిచే



బీజేపీ పొత్తు పెట్టుకుంటుందా? అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కొత్త డ్రామాలు ఆడుతున్నాయని బండి సంజయ్ అన్నారు. ఇదిలావుంటే రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లలో శ్రీ మార్కండేయ స్వామి వారి ఆలయం పవర్ ఫుల్ గా మారనుందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. అయోధ్య శ్రీ రామ మందిరానికి ఎంతో మంది భక్తులు సహాయ సహకారాలు అందించారు.. అదేవిధంగా ఈ మార్కండేయ గుడికి కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. సిరిసిల్ల పట్టణంలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. స్వామివారిని ఎంపీ బండి సంజయ్ దర్శించుకున్నారు. పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, పద్మశాలి సంఘం నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి.. మొక్కులు చెల్లించుకున్నారు. సిరిసిల్ల పద్మశాలి నాయకుల ఆధ్వర్యం లో శ్రీ మార్కండేయ స్వామివారి ఉత్సవాలు, శోభాయాత్ర ఘనంగా నిర్వహిస్తున్నారు. దేవాలయ నిర్మాణానికి భక్తులు అందరూ భాగస్వాములు అవ్వాలని కోరారు. గుడి నిర్మాణానికి తనవంతు సహాయం అందిస్తానన్నారు ఎంపీ బండి సంజయ్.

## కేసీఆర్ సభకు ఎందుకు రాలేదు..?

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష నేత చర్చల్లో పాల్గొనకపోవడాన్ని తప్పుపట్టారు. కృష్ణా జలాలపై చర్చ జరుగుతుంటే ఒక వ్యక్తి ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తిని కరీంనగర్ నుంచి తరిమికొడితే.. మహబూబ్‌నగర్ వాసులు ఎంపీగా గెలిపించారన్నారు. ఇంత ముఖ్యమైన అంశంపై మాట్లాడేందుకు కేసీఆర్ ఎందుకు రాలేదని నిలదీశారు. ఈ రోజు తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో కీలక ఘట్టంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణ ప్రాణ ప్రదమైన కృష్ణా జలాలపై అసెంబ్లీలో ప్రజా ప్రభుత్వం చర్చ పెట్టిందన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేది లేదని అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రజా ప్రభుత్వం పెట్టిందన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని కేసీఆర్ స్వాగతిస్తున్నట్టా..? అసెంబ్లీకి హాజరు కానందున వ్యతిరేకిస్తున్నట్టా..? అని ప్రశ్నించారు. ఒకప్పుడు ఎంపీగా బిక్ష పెట్టిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రయోజనాలే పట్టని కేసీఆర్ కు తెలంగాణ ప్రయోజనాలు పడతాయా? అని నిలదీశారు. నీళ్లపై కీలక చర్చ జరుగుతున్నప్పుడు.. ఆ వ్యక్తి ఫాం హౌస్‌లో పడుకున్నారని కేసీఆర్ ను ఉద్దేశించి విమర్శించారు. మరోవైపు బీఆర్ఎస్ నేత సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుపై సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. పద్మారావును నిజమైన తెలంగాణ ఉద్యమకారుడిగా పేర్కొన్నారు. ఆయనకు ప్రతిపక్ష నాయకుడు చేస్తే బాగుంటుందన్నారు. 551 టీఎంసీల నీళ్లు తెలంగాణకు రావాలని.. ఉత్తమ్‌కుమార్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారని.. ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ అనుకూలమా కాదా చెప్పాలి? అని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువదీరిన తర్వాత ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం కోసం అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారు. ఆ సమయంలో కేసీఆర్ తుంటికి శస్త్ర చికిత్స జరిగి విశ్రాంతి తీసుకున్నారు. అందువల్లే ఎమ్మెల్యేగా కూడా ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు. ఇటీవల అసెంబ్లీకి స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ ఛాంబర్ లో శాసనసభ్యుడిగా కేసీఆర్ ప్రమాణస్వీకారం చేశారు. ఇక ప్రధాన ప్రతిపక్ష నాయకుడి హోదాలో సభకు వస్తారని అందరూ భావించారు. కానీ రాలేదు. ఆ తర్వాత గవర్నర్ ప్రసంగం రోజు కూడా గులాబీ బాస్ అసెంబ్లీవైపు చూడలేదు. బీఏసీ మీటింగ్ కేసీఆర్, కడియం శ్రీహరి పేర్లను బీఆర్ఎస్ ఇచ్చింది. కానీ బీఆర్ఎస్ అధినేత బీఏసీ సమావేశానికి డుమ్మాకొట్టారు. హరీశ్ రావును పంపించారు. కానీ పేరు లేకపోవడం హరీష్ రావును బీఏసీ మీటింగ్ నుంచి బయటకు పంపారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజైన కేసీఆర్ శాసన సభకు వస్తారని భావించారు. అప్పుడు కూడా కేసీఆర్ గైర్హాజరయ్యారు. బడ్జెట్ పై జరిగిన చర్చలోనూ గులాబీ బాస్ పాల్గొనలేదు. ఇప్పుడు కృష్ణా జలాలపై కీలమమైన చర్చ జరగుతున్న సమయంలో ఆయన రాకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అందుకే స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి.. కేసీఆర్ రాకపోవడాన్ని తప్పుపట్టారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృష్ణా జలాలు తెలంగాణకు ప్రధాన ఆధారమని.. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నాడు విఫలమైందని ధ్వజమెత్తారు. కృష్ణాజలాలపై గత ప్రభుత్వం సరైన వాదనలను వినిపించలేదన్నారు. ఏపీ ప్రభుత్వం అదనపు నీటిని తరలిస్తున్నా మౌనంగా ఉన్నారని దుయ్యబట్టారు. ఇన్ ఫ్లో తగ్గి.. డైవర్షన్ పెరిగిందన్నారు. పాలమూరు- రంగారెడ్డికి రూ.27,500 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేదని విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలో 1200 టీఎంసీలు డైవర్ట్ అయినట్లు పేర్కొన్నారు. 811 టీఎంసీలలో కేవలం 299 టీఎంసీలనే క్లెయిమ్ చేశారని.. అలాంటి బీఆర్ఎస్ 50 శాతం కావాలని మాట్లాడటం వింతగా ఉందన్నారు. చేసిందంతా చేసి.. నల్లగొండలో సభ పెడితే ఏం లాభం ఉంటుందని ప్రశ్నించారు. నీటి పంపకాల విషయంలో గత ప్రభుత్వం ఎలాంటి అబ్జెక్షన్ చెప్పకుండా మిన్నకుండిపోయిందన్నారు. ఏపీ సీఎం జగన్ కు.. నాటి తెలంగాణ సీఎం కేసీఆర్ కృష్ణా జలాలను ధారపోశారని ఘాటు విమర్శలు చేశారు. ఇకపై సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా కృష్ణాజలాలను తరలించే ప్రసక్తే లేదన్నారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికీ అప్పజెప్పే ప్రసక్తే లేదన్నారు. కృష్ణాజలాలపై వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతామన్నారు. నదీజలాల పంపకాల్లో అన్యాయం జరిగిందనే ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడితే.. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా అన్యాయమే జరుగుతుందని మంత్రి ఉత్తమ్ వాపోయారు. బీఆర్ఎస్ వచ్చాక కృష్ణాజలాల్లో మరింత అన్యాయం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో.. హరీష్ రావు ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీకి వెళ్లి 299 టీఎంసీలు పంపకానికి ఒప్పుకుని.. నీటి వాటాలో తెలంగాణకు శాశ్వత నష్టం చేశారని దుయ్యబట్టారు. కృష్ణాజలాలపై ఏపీ సీఎం జగన్, కేసీఆర్ ఏకాంత చర్చలు జరిపారని.. ఈ విషయాన్ని స్వయంగా జగనే అసెంబ్లీలో చెప్పారన్నారు. శ్రీశైలం నుంచి రోజుకు 3 టీఎంసీల నీరు ఏపీకి వెళ్తుందని, దీనిపై ఎప్పుడైనా కేసీఆర్ నోరువిప్పి మాట్లాడారా ? అని ప్రశ్నించారు. నాడు బీఆర్ఎస్ చేసిన ఘనకార్యంతో.. నేడు నాగార్జునసాగర్ డ్యాం ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. అసెంబ్లీకి రాని వ్యక్తి.. మంగళవారం నల్గొండలో అసెంబ్లీకి వెళ్తావా అంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఉద్దేశించి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం అసెంబ్లీలో కృష్ణా జలాలపై చర్చ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో చర్చించి కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం చేసి పంపాలని కోరితే ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి రాలేదని విమర్శించారు . అసెంబ్లీకి రాని వ్యక్తి రేపు బహిరంగ సభకు వెళ్తారా అంటూ నిలదీశారు. బీఆర్ఎస్ ఈఎన్సీ మురళీధరరావు తమకు అనుకూలంగా మాట్లాడారని ఆరోపించారు. పదవీ విరమణ చేసినా పదేళ్లపాటు బీఆర్ ఎస్ ప్రభుత్వాన్ని కొనసాగించారని విమర్శించారు. కృష్ణా జలాలపై చర్చ సందర్భంగా హరీశ్ రావు సభను తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో చాలా మంది బీఆర్ఎస్ ఏజెంట్లు ఉన్నారని%ా% వారిపై త్వరలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈఎన్సీ మురళీధరరావు చేత బీఆర్ఎస్ తమకు అనుకూలంగా మాట్లాడించిందని ఆయన ఆరోపించారు. రిటైర్ అయినప్పటికీ ఆయనను పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిందని విమర్శించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967